సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 12 | జనవరి | 2025 | పేజీలు : 20



## మావోయిస్టు సీనియర్ నాయకుడు మచ్చ సోమయ్య లొంగుబాటు


జిల్లాలోని మిగిలిన ముగ్గురు మావోయిస్టు నేతలు లొంగిపోవాలి: జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



5 లో

## సంక్రాంతి శోభ...
# వీరభద్రుడి జాతర





వీరన్న కళ్యాణంతో

మొదలైన బ్రహ్మోత్సవాలు

వేలాదిగా తరలిరానున్న భక్తులు

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

700 మంది పోలీసులతో

భారీ బందోబస్తు

భీమదేవరపల్లి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: కోటి మొక్కులకు కొత్తకొండ సిద్ధమైంది. కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా పేరొందిన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వీరన్న కళ్యాణంతో శుక్రవారం ప్రారంభమయ్యాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర మొదలైంది. స్వామి వారి కళ్యాణంతో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు అగ్నిగుండాలతో ముగుస్తాయి

మిగతా 2లో..



# గీసుగొండ జాతరకు వేళాయె

భక్తుల కొంగు బంగారం

శ్రీలక్ష్మీ నరసింహస్వామి

నేటి నుంచి నాలుగు రోజుల పాటు జాతర

భారీగా తరలిరానున్న భక్తులు

దాతల సహాయంతో గుట్ట వద్ద

పలు అభివృద్ధి పనులు

ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు

గీసుగొండ జనవరి11మేజర్ న్యూస్ (సూర్య): సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గీసుగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతర ముస్తాబైంది.కోరిన కోరికలు నెరవేర్చే కొంగు బంగారంగా,భక్తుల ఇలవేల్పుగా గీసుగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి పేరు ఉంది.నేటి నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు.

### ఆలయ ప్రాముఖ్యత

కాకతీయుల వంశానికి చెందిన రాజుల కాలంలో వాగేశ్వర స్వామి అనే ఒక సాంస్కృత పండితుడు ఆస్థాన విద్వాంసుడుగా ఉండేవాడని, గీసుకొండ మండలంలో కొంత ప్రాంతాన్ని రాజులు అతనికి ఇనాముగా ఇచ్చినట్లు శిలాశాసనంలో బయట పడినట్లు తెలిపారు. అతడు నరసింహస్వామి భక్తుడని,ఒకరోజు స్వామి అతను భక్తికి మెచ్చి అతని సేవలు అందుకోవడానికి గీసుకొండ గుట్టపై

మిగతా 2లో..

## సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాలకు
# సకల సౌకర్యాలు కల్పించాలి



- కాళేశ్వరం ప్రతిష్ఠ నలుదిశలా వ్యాపించేలా ఏర్పాట్లు చేయాలి
- పుష్కరాల నిర్వహణకు కేటాయించిన రూ. 25 కోట్లు సద్వినియోగం చేయాలి
- సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన పనులను వేగంగా పూర్తి చేయాలి
- ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- పుష్కరాల ఏర్పాట్లపై అధికారులు ఆలయ కమిటీతో సమీక్ష

8 లో




## జూ పార్కు అభివృద్ధికి
# రాష్ట్ర ప్రభుత్వం కృషి

రాబోయే రోజుల్లో జూ పార్క్ కు వైట్ టైగర్, లయన్స్ తీసుకువస్తాం

అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

6 లో


# గీసుగొండ జాతరకు వేళాయే





మొదటి పేజీ తరువాయి..

జనవరి మాసంలో పుష్య శుద్ధ పౌర్ణమి రోజు వెలిశాడనే కథ ప్రచారంలో ఉంది.అప్పటినుండి ఆ భక్తుడు స్వామి వారికి గుట్టపై దేవాలయాన్ని నిర్మించి పూజలు చేసినట్లు చెప్పబడుతుంది.తర్వాత వైఖానస వేదాంత వంశీయులను ఈ దేవాలయానికి అర్చకులుగా నియమించారని వ్యవస్థాపక అర్చకులు వేదాంతం వెంకట నరసింహా చార్యులు,వేదాంతం మురళీకృష్ణ చార్యులు తెలిపారు.కోరిన కోర్కెలు తీర్చే భక్తుల కొంగు బంగారమైన గీసుగొండ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి జాతర నేటి నుంచి 16వ తేదీ వరకు వైభవంగా జరగనన్నట్లు వారు తెలిపారు.జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు



చెల్లిస్తుంటారని పేర్కొన్నారు.

### నేటి నుండి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

జాతర మొదటి రోజు రాత్రి గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయం నుంచి గుట్టపైకి ఉత్సవమూర్తుల తరలింపు,కల్యాణోత్సవం ఉంటుందని, 12న హోమ బలిహరణం,13న రాత్రి బండ్లు తిరుగుట,మొక్కుల చెల్లింపు,14న జాతర,కేశఖండనాలు,పుష్పయాగం,15న గ్రామ ఆలయానికి ఉత్సవమూర్తుల తరలింపుతో జాతర ముగుస్తుందని ఆలయ అర్చకులు వెంకట మురళి కృష్ణాచార్యులు తెలిపారు.గుట్టపైన బండ రాళ్ళ మధ్య చిన్న కోనేరు ఉండటం స్వామి వారి మహిమగా భక్తులు విశ్వసిస్తారని,ఏడాది పొడవున స్వచ్చమైన నీరు కోనేరులో ఉండటం ఇక్కడి ప్రత్యేకత అని,గుట్ట వెనుక భాగంలోనూ మరో చిన్న నీటి గుండం ఉందని,గుట్ట ఆవరణలో మొత్తం 4 నీటి గుండాలు ఉన్నాయని,ఎప్పటికి వాటిలో నీరు ఉంటుందని తెలిపారు.

### గుట్టదగ్గర ప్రాచీన సంపద....చరిత్రాత్మక ఆనవాళ్లు


వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్ట చుట్టూ ప్రదేశంలో సుమారు 8వేళ ఏళ్ల క్రితం నాటి క్రీస్తు శకం 14వ శతాబ్దం వరకు వివిధ కాలాలకు చెందిన అపూర్వమైన ప్రాచీన సంస్కృతికి సంబంధించిన ఎన్నోరకాల అవశేషాలు,ఆనవాళ్లు వెలుగులోకి వచ్చాయి.శిలా సంబంధమైన పనిముట్లు,టెర్రకోట మట్టి బొమ్మలు ఆకారాలు,బుద్ధుడి ప్రతిమ,పూసలు,రాతి ఆయుధాలు ఎన్నో బయటపడ్డాయి.గతంలో ఇక్కడ ప్రాచీన నాగరికత ఉందని ప్రముఖ శాస్త్రవేత్త ముత్తినేని రాధాకృష్ణ తెలిపారు.పురావస్తు శాఖ అధికారులు నామమాత్రంగా వచ్చి పరిశీలించారని,గుట్ట చుట్టూ ప్రాంతంలో పూర్తిస్థాయిలో పరిశోధనలు జరిపితే మరిన్ని అవశేషాలు,మరింత సమాచారం బయటపడే అవకాశం ఉందని స్థానికులు తెలిపారు.

### భక్తులకు అన్ని ఏర్పాట్లు కల్పించాం
### ఏనుగుల సాంబ రెడ్డి (దేవాలయ ఛైర్మెన్)



గీసుగొండ జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవాలయ ఛైర్మెన్ ఏనుగుల సాంబ రెడ్డి తెలిపారు.ఇప్పటికే గుట్ట పై భాగంలో దాతల సహాయంతో రేకుల షెడ్డు నిర్మాణం,మెట్ల మార్గంలో ఆర్చి పనులు పూర్తి చేశామని తెలిపారు.భక్తులకోసం త్రాగునీరు,విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ నెల 15 వరకు జాతర వైభవంగా నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

### జాతరకు ఇలా చేరుకోవచ్చు...



వరంగల్ నగరానికి కేవలం10 కిలోమీటర్ల దూరంలో ఆలయం ఉంటుంది.ఈ ఆలయానికి గొర్రెకుంట,పోతరాజుపల్లి మీదుగా చేరుకోవచ్చు.వరంగల్ నర్సంపేట రోడ్డు వద్ద ఉన్న కోట గండి సాయిబాబా ఆలయం నుంచి,ఏ నుమాముల మార్కెట్ నుంచి మొగిలిచర్ల మీదుగా,అక్కెంపేట,బాలయ్యపల్లి మీదుగా,అలాగే గీసుగొండ మండల కేంద్రం నుంచి జాతరకు చేరుకోవచ్చు.

# సంక్రాంతి శోభ.. వీరభద్రుడి జాతర

భీమదేవరపల్లి, డిసెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: కోటి మొక్కులకు కొత్తకొండ సిద్ధమైంది. కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా పేరొందిన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు వీరన్న కళ్యాణంతో శుక్రవారం ప్రారంభమయ్యాయి. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర మొదలైంది. స్వామి వారి కళ్యాణం తో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు అగ్ని గుండాలతో ముగుస్తాయి. బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. వీరన్న దర్శనం కోసం పలు జిల్లాల నుంచి భక్తులు లక్షలాదిగా తరలి రానున్నారు. ఉమ్మడి వరంగల్, సిద్దిపేట, మెదక్, హైదరాబాద్ తదితర జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. మకర సంక్రాంతి రోజున స్వామి వారిని దర్శించుకుంటే సర్వరోగ నివారణతో పాటు కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తులు వెండితో చేసిన కోరమీసాలు స్వామివారికి సమర్పించడం విశేషం.

### జాతరలో భక్తులకు సేవలు..

బ్రహ్మోత్సవాల జాతరలో ముల్కనూర్ పి హెచ్ సి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు 24 గంటలు, సుమారు 30 మంది వైద్య సిబ్బందితో వైద్య సేవలు అందించనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి తెలిపారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పరిశుభ్రతతో పాటు త్రాగునీరు అందించేందుకు అన్ని



ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు.

### పోలీసుల భారీ బందోబస్తు..

వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాజీపేట ఏసిపి తిరుమల్ నేతృత్వంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో 700 పైగా పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహించనున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. గుడి లోపల, ఆలయ పరిసర ప్రాంతాల్లో 30 సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతరం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. నాలుగు వైపులా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ప్రత్యేక బలగాలతో పాటు పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

### ఆలయ అభివృద్ధి పనులు..

స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో వీరన్న ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఆలయ ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య జ్ఞాపకార్థం రూ.35 లక్షల వ్యయంతో ధ్యాన మందిరం నిర్మించారు. కొండపైకి కాలి నడకన వెళ్లేందుకు రహదారి నిర్మాణం జరుగుతుంది. కొండపైకి మెట్ల నిర్మాణానికి రూ.10 లక్షల నిధులు కేటాయించారు. అందుకు సంబంధించిన పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి.

### బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాలు..



10 న వీరభద్ర స్వామి కళ్యాణం, 11 న త్రిశూలార్చన, 12 న లక్ష బిల్వర్చన, 13 న భోగి పండుగ, 14 న మకర సంక్రాంతి, 15 న కనుమ ఉత్సవం, 16 న నాగవల్లి, పుష్పయాగం, 17 న మహా పూర్ణాహుతి, త్రిశూల స్నానం, 18 న అగ్నిగుండాలు, సాయంత్రం స్వామివారి గ్రామ పర్యటనతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

### భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేశాం..
### ఆలయ ఈవో పి.కిషన్ రావు

వీరన్న జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. త్రాగునీరు, చలువ పందిళ్లు, మూత్రశాలలు, మరుగుదొడ్లతో పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. నేడు జరిగే స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో రానున్నారు. అందుకు తగ్గట్టుగా వసతులు కల్పిస్తున్నాం.

# అసాంఘిక శక్తులకు సహకరించొద్దు



## కొండచిలువ కలకలం

గీసుగొండ జనవరి 11 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కాకతీయ కెనాల్ నుండి బోల్ల గుట్టలకు వెళ్ళే మార్గంలో 10 అడుగుల కొండ చిలువ 'నేటి సూర్య' కెమెరాకు చిక్కింది.కొండ చిలువ పక్కనే పొలాల్లోకి వెళ్ళింది.

**సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఏటూరు నాగారం ఆధ్వర్యంలో**

## స్వయం ఉపాధి నందు ఉచిత శిక్షణ

ఏటూరునాగారం. జనవరి 11.మేజర్ న్యూస్ సూర్య: సమగ్ర గిరిజనాభి వృద్ధి సంస్థ ఏటూర్ నాగారం మరియు రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్సిట్యూట్ వారి ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు యూత్ ట్రైనింగ్ సెంటర్ ఏటూరునాగారం నందు జ్యూట్ బ్యాగ్ తయారీ నందు ఉచిత శిక్షణ ఇవ్వబడును.శిక్షణ సమయంలో మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించబడును మరియు శిక్షణానంతరం జ్యూట్ బ్యాగు తయారీ కొరకు అవసరమగు టూల్ కిట్ అందించబడును. ఇట్టి శిక్షణ కొరకు చదవటం మరియు వ్రాయటం వచ్చి ఉండాలి,వయసు 18 సం. ల నుండి 45 సం.లు ఉండాలి, ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి.కావున ఆసక్తిగల గిరిజన మహిళలు తమ యొక్క వివరాలను ఐటిడిఏ ఏటూరు నాగారం కార్యాలయం నందు నమోదు చేసుకోగలరని ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ ఏటూరు నాగారం ఒక ప్రకటన లో తెలిపినారు. పూర్తి వివరాలకు 8330954571 సంప్రదించగలరు.

## బీజేపీ 16వ డివిజన్ అధ్యక్షురాలుగా ప్రసన్న



గీసుగొండ జనవరి 11 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ 16 వ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలుగ ధర్మారం గ్రామానికి చెందిన జాలి గాపు ప్రసన్న ను నియమించినట్లు బీజేపీ పార్టీ హన్మకొండ జిల్లా ఎన్ని కల ఇన్చార్జి పెద్దోళ్ల గంగారెడ్డి శనివా రం నియామక పత్రాన్ని అందిం చారు. తన నియామకానికి సహకరిం చిన బీజేపీ రాష్ట్ర,జిల్లా నాయకత్వానికి, బూత్ కమిటీల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బీజేపీ అధికారం లోకి తీసుకురావడానికి పని చేస్తానన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**ఎస్ఐ మాలోత్ సురేష్**



నర్సింహులపేట జనవరి 11 సూర్య మేజర్ న్యూస్. యువత క్రీడల్లో రాణించాలి ఎస్ఐ మాలోత్ సురేష్. శనివారం మండలం గోపాతండా శివారులో నవతెలంగాణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ఐ సురేష్ అనంతరం మాట్లాడుతూ యువతకు క్రీడలతో శారీరక దృఢత్వము మరియు మేధస్సు బాగా వృద్ధి చెందుతాయని ఏది ఏమైనా క్రీడల పట్ల యువత ఆసక్తి చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జినుకల రమేష్, రామకృష్ణ, శ్రీకాంత్, అనిల్ తదితరులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



**ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ**

వెంకటాపురం నూగూరు జనవరి 11 సూర్య మేజర్ న్యూస్: అసాంఘిక శక్తులకు సహకరించొద్దని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. మండల పరిధిలోని తిప్పాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పెంక వాగు గ్రామంలో కార్డన్ నుండి సెర్చ్ శనివారం తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనుమానితులు, అపరిచితుల పట్ల





ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అసాంఘిక శక్తులకు సహకరించొద్దని సూచించారు. యువకులు గంజాయికి బానిసలు కావద్దని హెచ్చరించారు. నిషేధిత గుడుంబా ఎవరూ తయారు చేయొద్దని, విక్రయించొద్దని చెప్పారు. ప్రజలకు ఏమైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తామన్నారు.గ్రామంలోని యువత చదువు క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని వారికి వాలీబాల్ కిట్లు అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో వెంకటాపురం సిఐ బండారి కుమార్ ఎస్సై కొప్పుల తిరుపతిరావు , సీఆర్పీఎఫ్ డీఎస్పీ సతీష్,సివిల్ ఆలుబాక సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు జినుకల రమేష్**



నర్సింహుల పేట జనవరి 11 సూర్య మేజర్ న్యూస్. కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్. శనివారం మండలం లోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ మాట్లాడుతూ కొత్త పాత తేడా లేకుండా పార్టీ కోసం సమన్వయంతో పని చేయాలని సూచించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ కోసం సైనికుల పనిచేసి వచ్చే స్థానిక ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం అంటేనే కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని నిరూపించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మహబూబ్ ఖాన్, శ్రీను, పొన్నం శ్రీకాంత్, అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు చల్ల మధు, ఏర్పుల ప్రశాంత్, కొత్త మధు, గంగాధరి సత్తయ్య,గడ్డి రామ్ రెడ్డి, బానోత్ వీరన్న, సీతారాం రెడ్డి, గడ్డి వెంకట్ రెడ్డి,బానోత్ బిక్కు తదితరులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజ్ఞాన్ హై స్కూల్ లో సంక్రాంతి వేడుకలు



గీసుగొండ జనవరి11 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ధర్మారం విజ్ఞాన్ హై స్కూల్ లో సంక్రాంతి వేడుకలను ముం దస్తుగా ప్రారంభించారు. విద్యార్థు లు ఉపాధ్యాయులు రంగు రంగుల ముగ్గులతో పాఠశాల ఆవరణాన్ని అలంకరించి,భోగి మంటలు వేసి ,నృత్యాలు చేస్తూ సంక్రాంతి వేడుక లను ఘనంగా నిర్వహించుకు న్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎన్.సూర్య నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రంగవల్లి పోటీలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందచేశారు.సీనియర్ విభాగంలో మొదటి బహుమతి పొందిన విద్యార్థినులు శివప్రియ,పావని,అనూష,ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థినులు రోహిణి,సాత్విక,అక్షర,తృతీయ బహుమతి పొందినవారిలో అక్షయ,స్నిగ్ధ ఉన్నారు. జూనియర్ విభాగంలో మొదటి బహుమతి లాస్య,నాగ నిత్యశ్రీ, మహేశ్వరి, ద్వితీయ బహుమతిలో వర్షిని,హర్షిని,తృతీయ బహుమతిలో విన్నుత్న,సహస్ర, శ్రీనిక ఉన్నా రు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి,టీచర్స్ కళావతి,విజయ లక్ష్మి, కృష్ణవేణి, నేహా,విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ జెన్ కో కేటీపిపిటీఈఈ

## 1104 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

గణపురం రూరల్ జనవరి 11 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపి లో శనివారం తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య. ప్రధాన కార్యదర్శి జిఎస్.కనకరాజు ల ఆధ్వర్యంలో 1104 యూనియన్ డైరీ క్యాలెండర్ లను కే టిపిపి సిఈ సిహెచ్ ప్రకాష్ ఎస్ ఈ లు ఐవిల్.కోటేశ్వర్ రావు. పీవీవీ. మురళీ మోహన్ వేంకటేశ్వర రావు రామకృష్ణ ముత్యాల రావుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెన్ కో ఉపాధ్యక్షులు వంగ. కుమార స్వామి. వర్కింగ్ ప్రెసిడెంట్ తుల. శ్రీనివాస్. కోశాధికారి సంపత్ కుమార్. అడిషనల్ సెక్రటరీ.దొడ్డ. అనంత రామయ్య. పాతూరి. తిరుపతి. దవర్ల. సురేష్. రవీంద్ర చారి. జెలెందర్. మేకల. రమేష్. ముమీన. అనిత. సరస్వతి. వసంత. చంద్రమౌళి.ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

## పిచ్చి కుక్క స్వైర విహారం..!

### ఇటుకాలపల్లిలో పది మంది బాధితులు



నర్సంపేట, జనవరి 11, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట మండలం ఇటుకా లపల్లి గ్రామంలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. దాదాపు పది మందికి పైగా దాడి చేస గాయం చేసింది. శని వారం మధ్యాహ్నం ఇటుకాల పల్లి గ్రామ ప్రధాన రహ దారిపై వెళ్తున్న చిన్న పిల్లలు, యువకులు లక్ష్యంగా దాడి చేసింది. ఈ దాడిలో ఇద్దరు ముగ్గురికి తీవ్ర గాయాల య్యాయి. వీరంతా దరూ ప్రస్తుతం నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుం దన్నారు. ఈ ఘటనపై గ్రామస్తులు మండిపడుతున్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి

## పాలాభిషేకం చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది



నెల్లికుదురు జనవరి 11మేజర్ న్యూస్(సూర్య) గ్రామ పంచాయతీ ఉద్యోగులనుప్రభుత్వఉద్యోగులుగాగుర్తించినందుకుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామనితెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బండారి రాములు అన్నారు. శని వారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయఆవరణంలో గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులకుఒకటవ తారీఖునవేతనాలుఇవ్వడానికి పంచాయతీరాజ్ అధికారులకుఆదేశాలు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ చిత్రపటాలుఉన్నఫ్లెక్సీ కి గ్రామపంచాయతీ సిబ్బంది పాలాభిషేకం చేశారు .ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి సునీల్,జిల్లాఉపాధ్యక్షులు సాయిలు, శ్రీనివాస్, నరేష్,యాకుబ్ పాష, యాకాలు,రవి,నరసయ్య పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరాలి



## సంక్షేమ పథకాల జాబితా తయారీ ప్రక్రియ

## వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 11 (మేజర్ న్యూస్ సూర్య): రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా





పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడానికి అవసరమైన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు.16వ నుండి 18వ తేదీ వరకు ఫీల్ పనులు పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్ను బాధ్యత వహించేలానియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపి ఓలు, ఈడిఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా వ్యవసాయ బావులు

### పోతారాజుపల్లి రోడ్డు మార్గాన కనిపించని బావులు...

### జాతరకు వచ్చే భక్తులు జర భద్రం...

### రాత్రివేళ వచ్చేముందు జాగ్రత్త!... రక్షణ గోడ సైతం లేని వైనం

### వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

గీసుగొండ జనవరి 11 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పోతరాజు పల్లి నుండి గీసుగొండకు వచ్చే రహదారిలో వ్యవసాయ బావులు ఉన్నాయి. ఈ బావి రోడ్డుకు ఆనుకొని ఉండడంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని ఆటో డ్రైవర్లు,ద్విచక్ర వాహనదారులు జంకుతున్నారు.ఈ రహదారిలో





కొద్ది దూరం వ్యవధిలో సుమారు మూడు వ్యవసాయ బావులు రోడ్డుకు ఆనుకొని ప్రమాదకరంగా ఉన్నాయి.రాత్రి వేళ వస్తే ప్రమాదానికి గురికాక తప్పదని వాహనదారులు తెలిపారు.దానికి రక్షణగోడ సైతం లేదు.ఈ రోడ్డు గుండా వెళ్లే వారికి దగ్గరికి వచ్చే వరకూ ఇక్కడ బావి ఉన్న సంగతి తెలియడం లేదు.ఇక కొత్త వారు వస్తే బావి ఉన్న విషయం తెలియక ప్రమాదం జరిగే ఆస్కారం లేకపోలేదు.నేటి నుండి గీసుగొండ జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు ఎక్కువగా ఇదే మార్గాన వస్తుంటారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతిని ధులు స్పందించి బావిని పూడ్చివేయించాలని లేదా ప్రమాద సూచికలు,రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# మావోయిస్టు సీనియర్ నాయకుడు మచ్చ సోమయ్య లొంగుబాటు

**పలు హింసాత్మక ఘటనల్లో నిందితుడు**

**సోమయ్య పై రూ.8 లక్షల రివార్డు**

**లొంగిపోతే పునరావాసం కల్పిస్తాం**

**జిల్లాలోని మిగిలిన ముగ్గురు మావోయిస్టు నేతలు లొంగిపోవాలి**

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**సోమయ్యకు తనపై ఉన్న రివార్డు 8 లక్షల మొత్తం చెక్కు అందజేత**





భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 11 మేజర్ న్యూస్: మావోయిస్టు సీనియర్ నాయకుడుభూపాలపల్లి మండలం, పంబాపూర్ గ్రామానికి చెందిన మచ్చ సోమయ్య అలియాస్, స్వమ్మయ్య సురేందర్, సతీష్, డి సి ఎస్ ఇంఛార్జి వ్యవసాయ విభాగం, సౌత్ బస్తర్ డివిసి డీకే ఎస్ జెడ్ సి ఆఫ్ సీపీఐ మావోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన శనివారం భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఎదుట లొంగిపోయారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వివరాలను వెల్లడించారు గత 32 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు మచ్చ సోమయ్య పలు హింసాత్మక సంఘటనల్లో పాలుపంచుకున్నట్లు తెలిపారు. 62 సంవత్సరాల వయసున్న సోమయ్య 2023లోని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అనుమతి తీసుకొని లొంగుబాటుకు ప్రయత్నం చేసినట్లు తెలిపారు. అప్పటి మహదేవ్పూర్ ఏరియా కమిటీ సెక్రటరీ గాలి ఆగయ్య అలియాస్ జనార్దన్ ప్రేరణతో మాటలతో ప్రభావితమై 1990 లో సిపిఐ ఎమ్మెల్ పీడబ్ల్యూజి ఆర్గనైజేషన్ రైతు కూలీ సంఘం లో చేరాడని 1992 లో భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేశారని ఎస్పీ తెలిపారు.జైలు నుండి విడుదలైన తర్వాత, అతను 1993 లో పెద్దారెడ్డి అలియాస్ వెంకన్న నేతృత్వంలోని మహదేవ్పూర్ ఏరియా కమిటీలో పార్టీ సభ్యునిగా చేరాడని 1995 లో ఏరియా కమిటీ మెంబర్ గా పదోన్నతి పొందాడని. 1998లో మహదేవ్పూర్ ఏరియా కమిటీ లో కూకాటి వెంకటి అలియాస్ రమేష్, వికాస్, నేతృత్వంలో డిప్యూటీ కమాండర్గా పనిచేశారని. అతను 2003 లో డివిజనల్ కమిటీ మెంబర్ స్థాయికి పదోన్నతి పొందాడని ఆయన అన్నారు. అదే సంవత్సరంలో మహదేవ్పూర్ ఏరియా కమిటీ కి కార్యదర్శిగా నియమించబడ్డాడనిఉత్తర తెలంగాణాలో అణచివేత కారణంగా, వారు 2007 లో ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని దండకారణ్యం కు తమ షెల్టర్ జోన్ గా మారారని అతను 2007 లో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ నుండి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కి బదిలీ అయ్యాడన్నారు. సోమయ్య ను2007 లో సౌత్ బస్తర్ జనతన్ సర్కార్ లో వ్యవసాయ విభాగం (కృషి విభాగ్) బాధ్యతలు అప్పగించారని అతను సౌత్ బస్తర్ ప్రాంతంలో ఆదివాసీల వ్యవసాయ పద్ధతుల పెంపుకు కృషి చేశాడని చెరువులను తవ్వడం ద్వారా నీటిపారుదల నీటి వనరులను అభివృద్ధి చేశాడని జనతన్ సర్కార్ సభ్యులతో కూడిన చిన్న నీటి నిల్వలను సృష్టించాడని. సౌత్ బస్తర్ డీవీసీ ప్రాంతంలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు జనతన్ సర్కార్ కార్యకర్తల సహకారంతో దాదాపు 200 బోర్వెల్ లను తవ్వించాడని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు.అతను మూడు దశాబ్దాలు (32 సంవత్సరాలు) సుదీర్ఘ కాలం పాటు అండర్ గ్రౌండ్ క్యాడర్ గా ఉద్యమంలో పనిచేశాడనితెలంగాణ, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో పలు హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నాడని1998 లో గండి కామారం కాల్పుల్లో పాల్గొన్నాడని ఈ ఘటనలో వెంకన్న, చిట్యాల దళం కమాండర్ మరణించాడని 2002 లో సింగారం పందిపంపుల కాల్పుల సంఘటనలో లో 2018 లో దూలేడు లో .2024 లో పాలగూడెం లో పాల్గొన్నట్లు ఎస్పి తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం ముగ్గురు అజ్ఞాత మావోయిస్టులు ఉన్నారని వారు టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల రవి అలియాస్ గణేష్ ఉదయ్, చిట్యాల మండలం రామచంద్రాపూర్ కు చెందిన గాజె రాజు అలియాస్ రవి, రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన చెన్నూరి హరీష్ అలియాస్ రామన్న, లుకూడా జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబంతో సంతోషంగా గడపాలని ఎస్పీ ఈ సందర్భంగా అన్నారు. అనంతరం సోమయ్య పై ఉన్న ఎనిమిది లక్షల రివార్డు చెక్కును ఆయనకు అందజేశారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, భూపాలపల్లి ఎస్ఐ దాసరి సుధాకర్ లు పాల్గొన్నారు.

# తులం బంగారం ఎక్కడ రేవంత్ ?

**ప్రజల పక్షాన ప్రశ్నిస్తే కేసులా?**

**ఎన్ని కేసులైనా పెట్టుకో ప్రజల పక్షాన గొంతెత్తుతూనే ఉంటా**

**కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో**

**ఫైర్ అయిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

కమలాపూర్ జనవరి 11 మేజర్ న్యూ సూర్య : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి ఇప్పుడు ప్రజలను డైవర్ట్ చేస్తూ ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫైర్ అయ్యారు. శనివారం కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 70 లక్షల 8 వేల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను 70 మంది లబ్ధిదారులకు, 20 లక్షల 15 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను 84 మంది లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 70 మంది నా ఆడబిడ్డలకు తులం బంగారం ఎప్పుడు ఇస్తావని ప్రశ్నించారు.





ఏడాది గడిచిన ఇప్పటివరకు ఒక్కరికి కులం బంగారం ఇవ్వలేదని, ఓట్ల కోసమే హామీ ఇచ్చానని సీఎం రేవంత్ రెడ్డి ఒప్పుకోవాలన్నారు. మహాలక్ష్మి పథకం తో మహిళలకు 2500 ఇస్తామని అని చెప్పి ఇప్పటివరకు ఎందుకు దానిపై మాట్లాడటం లేదని అన్నారు. ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే వారి ఉసురు తగులుతుందన్నారు. పల్లెల్లో తిరుగుతుంటే కెసిఆర్ ను అనవసరంగా పోగొట్టుకున్నాం బిడ్డ అని తనతో చెప్పుకుంటూ కంటతడి పెడుతున్నారని అన్నారు. వృద్ధులకు 4000 పింఛన్లు, వికలాంగులకు 6000 పింఛన్లు ఇస్తామని చెప్పి ఇవ్వకపోగా నెల నెల వేయాల్సిన పెన్షన్ లు కూడా ఇవ్వడం లేదని ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఇలా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు వారు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తేనే కేసులు పెడుతున్నారని, ప్రజల పక్షాన ప్రశ్నిస్తే కేసులు పెడతామంటే ప్రతిరోజు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రశ్నిస్తూనే ఉంటానని ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ డైరెక్టర్ పోరండ్ల కృష్ణ ప్రసాద్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎర్రం ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొత్తకొండ జాతరలో పటిష్ట బందోబస్తు

**డీసీపీ షేక్ సలీమా**

భీమదేవరపల్లి, జనవరి 11, మేజర్ న్యూస్ సూర్య: కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల జాతరలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వరంగల్ సౌత్ సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తెలిపారు. జాతర నేపథ్యంలో భద్రత ఏర్పాట్లు పరిశీలించడంపై శనివారం వీరభద్ర స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, ఈవో కిషన్ రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. ఈవ్ టీజింగ్, మహిళలతో అనుచితంగా ప్రవర్తించడం, చోరీలకు పాల్పడడం వంటి ఘటనలపై పోలీసులు స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భక్తులకు క్యూలైన్లలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలు నిరంతరం గస్తీ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. వీరన్న గుట్ట పైకి మెట్ల దారి నిర్మాణాన్ని పరిశీలించారు. గుట్ట పైకి వెళ్లే వారి భద్రత కోసం 40 మంది పోలీస్ సిబ్బందిని కేటాయించాలని సీఐ రమేష్ కు సూచించారు. జాతరలో 700 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీసీపీ వెంట ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై సాయిబాబు ఉన్నారు.

# జూ పార్కు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

### రాబోయే రోజుల్లో జూ పార్క్ కు వైట్ టైగర్, లయన్స్ తీసుకువస్తాం

### అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హనుమకొండ ప్రతినిధి ,జనవరి 11, మేజర్ న్యూస్ సూర్య: రాబోయే రోజుల్లో వరంగల్ కాకతీయ జూ పార్కు కు వైట్ టైగర్, లయన్స్ ను తీసుకువస్తామని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హనుమకొండ హంటర్ రోడ్డు లోని కాకతీయ జూ పార్కులో రెండు పులులు, రెండు బైసన్,హాఫ్, బార్కింగ్ డీర్లను రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనమండలి వైస్ చైర్మన్




బండా ప్రకాష్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి లతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ హంటర్ రోడ్డులోని వరంగల్ కాకతీయ జూ పార్కులో రెండు పులులు, రెండు బైసన్ , హాఫ్ డీర్ , బార్కింగ్ డీర్ లను విడుదల చేసినట్లు తెలిపారు. జూ లోకి వచ్చిన జంతువులతో మనం మమేకమైతే అవి ఆరోగ్యంగా ఉంటాయని చెప్పారు.మీకు మానసిక ఒత్తిడి ఉంటే ఈ జూ లో వాకింగ్ చేయండి టైగర్ బోన్ లో నుండి బయటకు రాగానే ఆనందం వేసిందన్నారు. రాబోయే రోజుల్లో వైట్ టైగర్ , సింహాలను కూడా తీసుకొస్తామని తెలిపారు.

సందర్శకుల సంఖ్యను పెంచుకుంటాం..

హైదరాబాద్ తర్వాత పెద్ద జూ పార్క్ వరంగల్ లోని కాకతీయ జూ పార్క్ అని, ఇప్పటివరకు మీడియం జూ పార్కుగా ఉండేదని పేర్కొన్నారు. ప్రథమ శ్రేణి జూ పార్కుగా మార్చేందుకు కేంద్రం అనుమతి కోసం ప్రతిపాదనలను పంపించడం జరిగిందన్నారు. కేంద్రం నుండి అనుమతి లభిస్తుందన్నారు. హైదరాబాద్ కి మించి ఇక్కడ జూ పార్క్ అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. జూ పార్కులో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల నిమిత్తం రూ. కోటి నిధులతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి కమిషనర్ కు ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. ఫారెస్ట్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. విలువైన వృక్షాలు ఉన్నాయని, జంతువులతో పాటు విలువైన వృక్ష సంపదను కాపాడుకోవాలన్నారు. వారం రోజులలో ప్రజా ప్రతినిధులు ఫారెస్ట్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూ పార్క్ ను అభివృద్ధి చేసే విషయంలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎవరైనా పెంచుకునే వారు ఉన్నట్లయితే వారికి ఇచ్చే విధంగా అడాప్షన్ బ్రోచర్ ను విడుదల చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో జూ పార్కును మరింత పెద్దదిగా చేసేందుకు ఈ స్థలం సరిపోనట్లయితే బయటకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఈ విషయమై ఆలోచన చేసామని, దీనిపై కసరత్తు చేస్తున్నామని, సాధ్య అసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు, స్థలము అవైలబిలిటీ ఉంటే కేంద్రం సహకరించి నిధులను కేటాయించినట్లయితే సాధ్యపడుతుందన్నారు. పెద్ద జూ పార్కు అంటే చాలా ఖర్చుతో కూడుకున్న దని, దానికి కేంద్రం అనుమతి కూడా కావాల్సి ఉంటుందన్నారు. ఇవన్నీ సాధ్యమైతే దేవునూరు గుట్టల వైపు పెద్ద ప్రదేశం ఉందన్నారు. అక్కడికి పంపేందుకు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కేంద్రం సహకరిస్తే నూరు శాతం అభివృద్ధి చేస్తామని, ఇప్పుడున్న జూపార్కును సందర్శకుల కోసం ఎటువంటి ఇబ్బందులు




లేకుండా మరింత అభివృద్ధి చేస్తూ మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ ఫ్రీ జూ గా మార్చడం జరిగిందని, బట్ట సంచులను వినియోగించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జంతువులను, ప్రకృతిని కాపాడుకుంటేనే ఆనందంగా.. సంతోషంగా ఉంటామన్నారు. అడవిని కాపాడుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. సైన్స్ ఫెయిర్ మాదిరిగా జూ పార్క్ లో ని జంతువుల లపై పిల్లలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విషయంలో టికెట్ ధరలలో కన్సెషన్ ఇవ్వడం, కొంతమందిని ఫ్రీగా చూపించడం వాలంటీర్ గా తీసుకోవాలని అధికారులను సూచించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కాకతీయ జూ పార్క్ ప్రత్యేకతను సంతరించుకునే విధంగా అన్ని విధాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. సిటీ మధ్యలో ఉన్న ఈ జూ పార్క్ బయటకి తరలించాలి 200 ఎకరాల స్థలం కేటాయించి కేంద్ర ప్రభుత్వం అనుమతించాలన్నారు. నెలకు ఒకసారి డెరైక్టర్ విజిట్ చేయాలని తెలిపారు. కొండా సురేఖ అటవీ శాఖ మంత్రి గా ఉన్నప్పుడు ఈ జూ అభివృద్ధి చెందింది అని పేరు వస్తే నాకు సంతోషమన్నారు. కార్యక్రమంలో డీఎఫ్ఓలు లావణ్య,, అనూజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.







## యాసంగి పంటలకు

## నీటిని విడుదల చేయాలి




చిట్యాల, జనవరి 11 మేజర్ న్యూస్: యాసంగిలో రైతులు సాగు చేస్తున్న పంటలను కాపాడేందుకు ఎస్సారెస్పీ డిబిఎం 38 కాల్వ ద్వారా సాగు నీరు అందించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల రైతులు యాసంగిలో వేసిన వరి, మొక్కజొన్న పంటలు సాగు నీరు లేక ఎండిపోయే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. మండలంలోని వాగులు, చెరువులు కుంటలు, బోరు బావులు అడుగంటి పోయాయన్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే స్పందించి, డిబిఎం 38 కాల్వ ద్వారా సాగునీరు అందించి మండలంలోని చెరువులు, వాగులు, నింపి రైతుల పంట పొలాలు కాపాడాలని అల్లం రవీందర్ కోరారు.

# వీఐపి దర్శనాలు ఈసారి కూడా బంద్

### అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి, జనవరి 11 ,మేజర్ న్యూస్ సూర్య: కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు భారీగా భక్తులు తరలిరానుండడంతో ఈసారి కూడా వీఐపీ పాసులు రద్దు చేసినట్లు ఈవో కిషన్ రావు శనివారం తెలిపారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల జాతరలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా వీఐపి పాసులు రద్దుచేసి, టికెట్ కొనుగోలు ద్వారానే వీరన్నను దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరైనా వీఐపి పాసుల కోసం రూ.200 చెల్లించి స్వామివారిని దర్శించుకోవాలన్నారు. ఆలయానికి ఆదాయాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యకర్తల కోసం వీఐపీ పాసులను కొనుగోలు చేస్తారని తెలిపారు. ఈసారి కొత్తకొండ జాతరకు భక్తులు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నందున, అందుకు తగ్గట్లుగా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.



# పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా

# ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం



### రేగొండ లో ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ

రేగొండ,జనవరి 11,మేజర్ న్యూస్ (సూర్య): రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రూ.5 లక్షలతో నిర్మించనున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అధికారులు ,కాంగ్రెస్ నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.23,02,668 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న రూ. ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందా అనే సందేహం ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో.. అట్టి సందేహాన్ని నివృతి చేసేందుకే ఈరోజు రూ.5 లక్షలతో నియోజకవర్గం లోని మండల కేంద్రంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అవగాహన కల్పించనునట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన రోజు నుండి కేవలం 20 రోజుల్లోనే అన్ని హంగులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర తెలిపారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఇంటి నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎంపీడీవో ఏం వెంకటేశ్వరరావు, తాసిల్దార్ కార్యాలయ ఆర్ ఐ జూపాక నరేష్ కుమార్, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూటోజు కిష్టయ్య, సొసైటీ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, జడ్పిటిసి సాయిని విజయ ముత్యం , జిల్లా నాయకులు మోడెం ఉమేష్ గౌడ్ , ఎన్ఎస్ఆర్ అధినేత నాయినేనిసంపత్ రావు, పుల్లూరి బాబురావు, ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షులు సూరం వీరేందర్ , మటిక సంతోష్, పొనుగోటి వీరబ్రహ్మం, వావిలాల రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు వైనాలా ప్రభాకర్, నిమ్మల విజేందర్, కానుగుల తిరుపతి, బైకని కుమారస్వామి,బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జోరు సుదర్శన్ ముడుపు అశోక్ రెడ్డి, పత్తి ప్రభాకర్ , మేకల బిక్షపతి, లింగంపల్లి రామారావు, కట్టంగూరు మనోహర్ రెడ్డి, బొట్ల సుధాకర్,బొల్లెపల్లి చంద్రమౌళి గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి,ఎడ్ల మల్లారెడ్డి, గంగుల రమణారెడ్డి,గండి తిరుపతి గౌడ్, రమణ తిరుపతి, ముద్దమల్ల రవి, తోకల సురేందర్ రెడ్డి, ఎస్సారెస్పీ మాజీ చైర్మన్ నడిపెల్లి వెంకట్రావు, బోయిన వినోద్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ సాబీర్ అలీ, మాజీ సర్పంచులు సూధనబోయిన ఓం ప్రకాష్, నాంసాని రాంబాబు, బొజ్జం రవి, సూర మహేందర్, కట్ల మధుసూదన్ రెడ్డి, జంగిటి సుధాకర్, సునీత రవీందర్, బండారి కవిత దేవేందర్, ముడుతనపల్లి శంకరయ్య,పాత పెళ్లి సంతోష్ ఉప సర్పంచ్ రాజు అమ్ముల రాజయ్య,అంబాల చందు గౌడ్, మాజీ ఎంపీటీసీలు మైస బిక్షపతి, పట్టేం శంకర్, దుగ్యాల రాజేశ్వరరావు,చిగురు మామిడి కుమారస్వామి, బొట్ల కవిత రవి సామ్రాట్, సాదు సారంగపాణి, గడ్డం సంధ్య వెంకటస్వామి, మాటూరి తిరుపతి,శ్రీపతి సంతోష్, యూత్ నాయకులు కనకం రమేష్, మోటె కిరణ్, మండల యూత్ అధ్యక్షుడు కోయిల క్రాంతి ,యూత్ నాయకులు బోయిని తిరుపతి,అచ్చ దేవేందర్, ముదురు కొల్ల తరుణ్,పున్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఎం హైస్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు




గణపురం రూరల్, జనవరి 11 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ ఎంజీఎం హైస్కూల్ లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం రంగవల్లి, పతంగి పోటీలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు భోగి పళ్ళు పోసి రంగ వల్లులతో, హరిదాసులతో, భోగిమంటలతో, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేస్తూ, గాలిపటాలు ఎగురవేస్తూ పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ తెలుగువారి ఆచార వ్యవహారాల సంపద సంక్రాంతి అని, మా విద్యాసంస్థకు విద్యార్థుల తల్లిదండ్రులు పోషకులని అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినట్లు







ఆయన తెలిపారు. గెలుపొందిన పాఠశాల పేరెంట్స్ కోడగాని అపర్ణ మొదటి బహుమతి 2116, రఘుసాల రమాదేవి రెండవ బహుమతి 1116 దుంప ఉమాదేవి, మూడవ బహుమతి 516గా అందజేశారు. తదనంతరం బొమ్మలకొలువు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, యాకేష్,తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# మీభద్రతే మీకుటుంబానికి రక్ష

### వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### ఎస్ఐ రమేష్ బాబు

నెల్లికుదురుజనవరి 11 మేజర్ న్యూస్(సూర్య) : వాహనదారులు బయటకు వెళ్ళిన ప్రతిసారి జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ప్రయాణించాలని ఎస్ఐ రమేష్ బాబు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోవాహనదారులకు రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా ఎస్ఐ అవగాహన కల్పించారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు భద్రతనుపాటేస్తూట్రాఫిక్ నియమాలను అనుసరిస్తూప్రయాణం కొనసాగించాలని,వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని,ప్రయాణం చేసే వారికుటుంబ సభ్యులు తమ కోసం ఆలోచిస్తారని ఆలోచనమరవకుండా జాగ్రత్తగా ప్రయాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్ రెడ్డి,గుంటుక యాకయ్య, కానిస్టేబుల్ రమ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా

### టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్

హనుమకొండ ప్రతినిధి, జనవరి 11, మేజర్ న్యూస్ సూర్య: ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే టీచర్ల యొక్క సమస్యలపై గళ మెత్తుతానని కూడా మాజీ చైర్మన్ నల్గొండ,వరంగల్, ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా హనుమకొండలోని అశోక కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రతినిధిగా,ఉద్యమకారుడిగా,అధ్యాపకుడిగా పని చేస్తున్నటువంటి తనకు ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన ఉందన్నారు.ఆ సమస్యలను పరిష్కరించడానికి వరంగల్, నల్గొండ,ఖమ్మం టీచర్ల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు.ఏ పార్టీలతో సంబంధం లేకుండా ఇండిపెండెంట్ గానే బరిలో నిలుస్తానని, ప్రభుత్వ, ప్రైవేటు అధ్యాపకులు, ఉపాధ్యాయులు భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, విద్యాసంస్థల అధినేతలు మూగల కుమార్ యాదవ్, సతీష్, పులి శ్రీనివాస్, చిరంజీవి, నాయకులు,అధ్యాపకులు, వివిధ బి సి సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాలకు

# సకల సౌకర్యాలు కల్పించాలి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 11 మేజర్ న్యూస్: మే 15 నుండి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాలకు సకల సౌకర్యాలు కల్పించాలనిఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. శనివారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, గోదావరి సంగమ తీరంలోని పుష్కర ఘాట్లను కాశి, హరిద్వార్, ప్రయాగ పుణ్యక్షేత్రాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని పర్వదినాల సందర్భంగా చేసే ఏర్పాట్లలాగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలన్నిటిని అత్యాధునిక వసతులతో కళాత్మకంగా రూపొందిచాలని ఆదేశించారు. సరస్వతి పుష్కరాలు దేశంలో మరెక్కడా జరగవని, కాళేశ్వరం సంగమ స్థలంలో మాత్రమే వందల ఏళ్లుగా నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు. పుష్కరాల ఏర్పాట్లు, స్నాన ఘట్టాల ఆధునీకరణ, పారిశుద్ధ్య పనుల కోసం కేటాయించిన రూ.25 కోట్ల నిధులను సద్వినియోగం చేసి కాళేశ్వరం ప్రతిష్ఠ నలుదిశలా వ్యాపించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. తెలంగాణా, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్రల కూడలిలో గోదావరి, ప్రాణహిత నదులు, అంతర్వాహినిగా సరస్వతి స్రవంతి కలిసే చోటు అత్యంత పవిత్రమైన సంగమమని ఆయన గుర్తు చేసారు. 'స్నాన ఘట్టాలను ఆధునికంగా నిర్మాణం చేయాలన్నారు. రోడ్ల పునర్మించడం, విస్తరించడం, మరమ్మతులు చేయాలని ఆదేశించారు. సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. హెలికాప్టర్ జాయ్ రైడ్ల కోసం హెలిపాడ్లకు మరమ్మతులు చేసి మూడు హెలిప్యాడ్స్ సిద్ధం చేయాలని తెలిపారు. ఆలయ పర్యాటక ప్రదేశంగా కాళేశ్వరానికి చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి ఏడాది పొడవునా భక్తులు వచ్చేలా రాజీ పడకుండా మౌలిక వసతుల నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. మంచి పేరున్న కన్సల్టెంట్ సంస్థలను నియమించుకునే స్వేచ్ఛ మీకుందని దేవాదాయ, నీటి పారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, రెవిన్యూ, టూరిజం, ట్రాన్స్ కో, ఆర్టీసి అధికారులంతా సమన్వయంతో ఎలాంటి



ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లలో భాగస్వాములు కావాలని అన్నారు. కాళేశ్వరంలోని ఆర్టీసి బస్ స్టేషన్ ఉన్న ప్రదేశంలో అత్యాధునిక, ఆకర్షణీయమైన మోడల్ బస్ స్టేషన్ తయారు చేయాలని తెలిపారు. అత్యాధునిక వీధి దీపాలు, ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, వీటి ఏర్పాటు కోసం రూ.62 లక్షల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయని తెలిపారు. కొత్త జనరేటర్ లను కూడా కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న కుంబాభిషేకం పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ కమిషనర్ ఇ.శ్రీధర్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఎస్ ఈ దుర్గాప్రసాద్, టూరిజం ఎండీ ప్రకాశ్ రెడ్డి, ట్రాన్స్ కో ఎస్ ఈ మల్సూర్ నాయక్, ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ నిర్మల, డిపిఓ నారాయణరావు, ఇరిగేషన్ ఇఇ తిరుపతి, డిపిఆర్వో శీలం శ్రీనివాసరావు, కాళేశ్వరం ఇఓ మారుతి, భూపాలపల్లి ఆర్టీసీ డివిజనల్ మేనేజర్, డిఎం ఇందుఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ విజయభాను, దేవస్థానం పర్యవేక్షకులు శ్రీనివాస్, ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జనవరి 11 ,మేజర్ న్యూస్ సూర్య: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం జిల్లాలోని క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు పింకేష్ కుమార్, రెవెన్యూ రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, ఎస్డీసీలు, సంబంధిత జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని, క్రియాశీల పాత్రను పోషించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 భూభారతి (ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, ఇళ్లు లేదా కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో ఈ భూముల వివరాలను సేకరించాలని, 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 6000 చొప్పున రెండు విడతలుగా రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తి చేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని పేర్కొన్నారు.ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డులుకొత్త ఆహార భద్రత కార్డులు పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని చెప్పారు. మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

**ఇందిరమ్మ ఇళ్ల పథకం....**

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జీఓ నంబర్ 7 ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరి గుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు,



భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం ఈ నెల 18 లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని తెలిపారు. ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ జూమ్ సమీక్షలో జనగామ ఆర్డీవో గోపీరామ్, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏడీ సర్వే అండ్ ల్యాండ్స్ మన్యంకొండ, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలు, డిప్యూటీ తహసీల్దార్ లు, ఆర్ఐలు, ఏఈఓలు, సర్వేయర్ లు, తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**అంకుశాపూర్ క్రీడాకారులకు క్రికెట్ కిట్టు అందచేత**

**బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ దుగ్యాల రామచందర్ రావు**

**బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు**

టేకుమట్ల జనవరి 11 మేజర్ న్యూస్ సూర్య : క్రీడలు శరీర దారుఢ్యాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొదిస్తాయని బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి దుగ్యాల రామచంద్రరావు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గురువు నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా శనివారం టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ క్రీడాకారులకు బిజెపి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ దుగ్యాల రామ్ చందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు ఇరువురు కలిసి అంకుశాపూర్ జట్టుకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామస్తులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**అందజేసిన ఎస్ ఆర్ ఆర్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**



రాయపర్తి, జనవరి 11(మేజర్ న్యూస్ సూర్య):వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు ఎండీ యూసఫ్ కూతురు అనారోగ్యంతో బాధపడుతుండగా శనివారం బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎస్ఆర్ఆర్ ప్రతినిధి ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ₹సురేందర్ రాథోడ్ నాయక్ చే అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు ₹గజవెల్లి ప్రసాద్, ఆశ్రఫ్ పాషా, కోలా సంపత్, నేతవత్ శ్రీధర్,దేదావత్ ఉపేందర్, గట్టు ప్రవీణ్, కోట బిక్షపతి, ఎండి హుస్సేన్, సల్మాన్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చేనేత కార్మికులు

స్టేషన్ ఘనపూర్, జనవరి11,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివుని పల్లి గ్రామంలోని చేనేత సొసైటీ భవనంలోసొసైటీ చైర్మన్ గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి,ఎంపీ కడియం కావ్య చిత్రపటానికి చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల కష్టాన్ని గుర్తించి తాము ఆర్థికంగా ఎదగాలని, చేనేత వృత్తి అభివృద్ధి చెందాలని నేతన్న పొదుపు త్రిఫ్ట్ ఫండ్, నేతన్న భీమా, నేతన్న భరోసా 40 శాతం సబ్సిడీ అమలు చేస్తున్నటువంటి సీఎం రేవంత్ రెడ్డి , చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పడాల యాదగిరి, చిదురాల సదానందం, ఈగల లక్ష్మీనారాయణ, బిట్ల రంగయ్య, ఎక్కలదేవి ఉప్పలయ్య, గుండు పద్మ, చింతకింది ప్రేమలత, చిట్యాల సిద్ధిరాములు, సిద్దుల వెంకటేశ్వర్లు, చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## 25 బస్తాల నల్ల బెల్లం పట్టివేత

**ఎస్ఐ మాలోత్ సురేష్**

నర్సింహుల పేట జనవరి 11 సూర్య మేజర్ న్యూస్. 25 బస్తాల నల్ల బెల్లం పట్టివేత, ఎస్ఐ మాలోత్ సురేష్. శనివారం ఉదయం పూసల తండా వైపు పెట్రోలింగ్ చేస్తుండగా పూసల తండా గ్రామం శివారులో బాధవత్ లక్ష్మి పొలం వద్ద వాహనంలో ఉన్న బెల్లం బస్థాలను డంపు చేస్తుండగా పోలీస్ వారిని చూసి పారిపోతుండగ అనుమానాస్పదంగా ఉండడంతో పోలీస్ వారు అక్కడికి వెళ్లి చూడగా బొలెరో ఉన్న బెల్లంను వాహనం నుండి 25 బెల్లం బస్తాలను డంపు చేస్తున్నారు మరియు మిగతా 10 బస్థాలను ఇండికా కార్లో మిగిలిన 15 బస్థాలను బోలారో వేసుకొని మరిపెడకు తరలిస్తుండటం తో వారిని అదుపులోకీ తీసుకొని విచారించగ తన పేరు బాధవత్ చొక్ల అని అతనిది డూప్య తండా అని చెప్పి నేను రవి అనే వ్యక్తి నుండి బెల్లం ను కొని దగ్గరి తండా లలో అమ్ముతానని చెప్పాడు అతనిని మరియు అతని బోలోరో వాహనాన్ని మరియు ఇండిక కార్ ను ద్విచక్ర వాహనాన్ని



అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కీ తరలించి వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీసులు కృష్ణ, బాలాజీ, రమేష్, హరి, రమేష్, తదితరులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యను ఖండించిన ప్రజాసంఘాల నాయకులు

కాటారం, జనవరి 11, సూర్య న్యూస్: చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ కి చెందిన ఎన్ డి టీవీ జర్నలిస్ట్ ముకేశ్ చంద్రకర్ హత్యను ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్, రాదండి దేవేందర్, కామర గట్టయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలో నానాటికి పత్రిక స్వేచ్ఛ దిగజారుతున్నదని నిజాన్ని నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని దీంట్లో భాగంగానే చంద్రకర్ హత్య జరిగిందని పేర్కొన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రం బస్తర్లో ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ బస్తర్ జంక్షన్ పేరిట యూట్యూబ్ ఛానల్ ద్వారా అక్కడి ఆదివాసి ప్రజలపై ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మారణకాండను, అభివృద్ధి పేరుతో రాష్ట్రంలోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న విధానాన్ని తన వార్తలు ద్వారా సమాజానికి తెలియజేస్తున్నాడని అన్నారు. ఆదివాసుల పైన దళితుల పైన, మైనార్టీల పైన మిషనరీలపైన జరుగుతున్న దాడులను వార్తల రూపంలో చూపిస్తున్నాడని అన్నారు. 120 కోట్ల రహదారి నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసినందుకే అతన్ని ప్రభుత్వం హత్య చేసిందని,ఇందులో కుటుంబ సభ్యుల ప్రమేయం ఏమి లేదని,సదరు కాంట్రాక్టర్ అక్కడి బిజెపి ప్రభుత్వమే ఈ హత్యకు బాధ్యత వహించాలని అన్నారు..గత ఏడాది ఫ్రాన్స్ కు చెందిన రిపోర్టర్ విత్తౌట్ బోర్డర్స్ సంస్థ విడుదల చేసిన వరల్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ లో 180 దేశాలకు గాను భారతదేశం 159 స్థానంలో ఉన్నదని, పత్రికా స్వేచ్ఛ తీవ్ర ఆందోళనకరంగా ఉన్న 31 దేశాల్లో భారత్ కూడా ఉండడం, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే భారత్లో ఈ పరిస్థితులు ఇబ్బందికరమని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పత్రిక స్వేచ్ఛ కోసం ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ ది హిందూ ఎడిటర్ రామ్, హక్కుల నాయకులు ప్రశాంత్ భూషన్ లు సుప్రీంకోర్టుకు వెళ్లిన విషయాన్ని



మరవరాదని అన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రశ్నించినందుకు గతంలో కల్బురి , గౌరీ లంకేష్ మొదలు ఇప్పుడు చంద్రకర్ వరకు ఎందరో జర్నలిస్టులు అసలు బాసారని అన్నారు. గతంలో గుజరాత్ మారణహోమం గురించి ప్రసారాలు చేసినందుకు బీబీసీ యాజమాన్యంపై ఐటి దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసారని, ది హిందూ, ది వైర్, న్యూస్ క్లిక్ మీడియాలకు విదేశాల నుండి నిధులు వస్తున్నాయని తప్పులు కేసులతో అనేక ఆంక్షాలు విధించారని అన్నారు..ఇప్పటికైనా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పైన పైన జరుగుతున్న దాడులను, హత్యలను అరికట్టాలని, జర్నలిస్టుల భద్రత కోసం కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఫ్రీలాన్స్ జర్నలిస్టు చంద్రకర్ హత్య కేసు నిందుతులను కఠినంగా శిక్షించాలని, మృతుడు కుటుంబానికి 10 కోట్ల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు గట్ల రాజయ్య, ముంజల బిక్షపతి, లక్ష్మీనారాయణ, యుగంధర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడలతో ఉద్యోగ అవకాశాలుంటాయి

## స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమ్ శర్మ

స్టేషన్ ఘనపూర్, జనవరి 11,మేజర్ న్యూస్(సూర్య): క్రీడలతో ఉద్యోగ అవకాశాలు ఉంటాయని ఏసీపీ భీమ్ శర్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అలాగే జనగామ జిల్లా కబడ్డీ అసోసియేొన్ అనుమతితో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వాగత్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 11,12,13 తేదీలలో నిర్వహించే 17 వ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ కబడ్డీ క్రీడోత్సవాలను స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమ్ శర్మ, సీఐ వేణు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు వెళ్లకుండా క్రీడలపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించ వచ్చని తెలిపారు. క్రీడల వల్ల శరీర దారుఢ్యాౌతో పాటు,మానసిక ఉల్లాసం,క్రీడాకారుల మధ్య స్నేహ భావం పెరుగుతుందన్నారు.

క్రీడాకారులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని నిరంతరం సాధన చేయాలని పేర్కొన్నారు.17 సంవత్సరాలుగా రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తున్న స్వాగత్ యూత్ బాద్యులను అభినందించారు. స్వాగత్ యూత్ గౌరవ అధ్యక్షుడు పోగుల సారంగపాణి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో చాగల్లు గ్రామం కబడ్డీకి పుట్టినిల్లుగా పేర్గాంచిందని తెలి పారు. చాలామంది జాతీయ క్రీడాకారులను అందించిన ఘనత తమ గ్రామానికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మందరమేష్,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు,టీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు ఇనుగాల నర్సింహ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్



మారపాక వసంత్, యూత్ కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్,సానాది రాజు, మాజీ ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, నాయకులు చేపూరి ప్రభాకర్ పొన్నరాజేశ్,పీఈటి అన్నెపు కుమార్,సుధాకర్,మధు స్వాగత్ యూత్ అధ్యక్షుడు కూనరాజు, కోశాధికారి అన్నెపు అనిల్, రంగు యాకయ్య, సోన్నాయిల సురేష్. బూర్ల కుమార్. కత్తెర శాల వెంకటేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది



నెల్లికుదురు జనవరి 11 మేజర్‌న్యూస్(సూర్య): గ్రామ పంచాయతీ ఉద్యోగు లను ప్రభుత్వఉద్యోగులుగాగుర్తించినందుకుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామనితెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బండారి రాములు అన్నా రు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవర ణంలో గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులకుఒకటవ తారీఖునవే తనాలు ఇవ్వడానికి పంచాయతీరాజ్ అధికారులకుఆదేశాలు జారీ చేసినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ చిత్రపటాలు ఉన్నఫ్లెక్సీ కి గ్రామపంచాయతీ సిబ్బంది పాలాభిషేకం చేశారు.ఈకార్యక్రమంలో ప్రధానకార్యదర్శి సునీల్, జిల్లా ఉపాధ్యక్షులు సాయిలు ,శ్రీనివాస్ ,నరేష్,యాకుబ్ పాష, యాకాలు,రవి ,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలి

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్



ములుగు ప్రతినిధి, జనవరి 11 (మేజర్ న్యూస్ సూర్య) : స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమాయ త్తం కావాలని కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. శనివా రం నిర్వహించిన కార్యకర్తల సమావే శంలో ఆయన మాట్లాడారు. కాం గ్రెస్ కార్యకర్తలు ప్రజల మద్యలో ఉండాలని, కాంగ్రెస్ నాయకుల్లో, కార్యకర్తల్లో విబేధాలు ఉంటే అధిష్టానం దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లకు వివరించాలన్నారు. కాంగ్రెస్ మండలాల అధ్యక్షులు కార్యకర్తలకు అం దుబాటులో ఉండాలని, గ్రామాల్లో చిన్న సమస్య లు ఉంటే గ్రామంలోనే కూర్చొని పరిష్కరించుకోవాలని, అంతే తప్ప బయట ఎక్కడ కూడా మాట్లాడవద్దన్నారు. పార్టీ కోసం పని చేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని, మంత్రి సీతక్క ఆదేశాలను నాయకులు, కార్యకర్తలు తప్పక పాటించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లిన్ స్వీప్ చెయ్యడం కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిష్ఠానం అనుమతులు లేకుండా ఎలాంటి ప్రెస్ మిట్ లు పెట్టవద్దని, స్థానిక ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. సీనియర్లు, జూనియర్ లు అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే మంచి ఫలితాలు వస్తాయని, దీనికోసం అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

## కాంగ్రెస్ పాలనలోనే నేతన్నకు భరోసా

**ముఖ్యమంత్రి ఇచ్చిన మూడు పథకాలతో**

**నేతన్న కళ్ళలో ఆనందం**

**రేవంత్ రెడ్డి ఫొటోకు చేనేత కార్మికుల పాలాభిషేకం**

**చైర్మన్ శంకర్ లింగం**




శాయంపేట, జనవరి 11, ( సూర్య న్యూస్) : చేనేత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు కొత్త పథకాలను అమలు చేయుటకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినందుకు గాను మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘ పాలకవర్గం, కార్మికులు రేవంత్ రెడ్డి చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా చేనేత సంఘ చైర్మన్ మామిడి శంకర్ లింగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు పథకాలతో కార్మికులకు లభించే కోరుతుందని, తెలంగాణ నేతన్న పొదుపు ( త్రిఫ్ట్ ఫండ్) పథకంలో కార్మికుని వేతనంలో నుండి 8% ప్రభుత్వానికి జమ చేస్తే ప్రభుత్వం కార్మికుని ఖాతాలో 16% జమ చేస్తారని, తెలంగాణ నేతన్న భద్రత ( భీమా ) పథకంలో కార్మికుడు చనిపోతే 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా కార్మికుని వయసుతో ఎలాంటి పరిమితి లేకుండా చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే నేత కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి కార్మికుడికి 18 వేల రూపాయలను, అనుబంధ కార్మికుడికి 6000 రూపాయలను చెల్లించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న మూడు పథకాలను ప్రవేశపెట్టి చేనేత కార్మికులకు ఎంతో భరోసా కల్పించారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘ డైరెక్టర్లు రంగు ఆనందం, దిడ్డి ప్రభాకర్, దాసరి సమ్మయ్య, బూర లక్ష్మీనారాయణ, బాసని పద్మ, మెండు సమ్మక్క, కార్మికులు బూర మొగిలి, ఆకునూరు జనార్ధన్, మంత్రి అశోక్, వలపదాసు చంద్రమౌళి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బైకులు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ఆస్పత్రికి తరలించిన 108 సిబ్బంది**

రేగొండ,జనవరి 11,మేజర్ న్యూస్ (సూర్య): రేగొండ పోలీస్ స్టేషన్ పరిధి లో సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎదురెదురు బైకులు ఢీకొని ఇద్దరు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు.సంఘటన విషయాన్ని అందుకున్న 108 సిబ్బంది హుటాహుటిన వెళ్లి ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నట్లు వాహన సిబ్బంది దేవేందర్ తెలిపారు.రేగొండ మండల కేంద్రంలోని జగ్గయ్యపేట రోడ్డులో సాయంత్రం జరిగిన బైక్ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా వారికి ప్రథమ చికిత్స అందిస్తూ 108 అంబులెన్స్ ద్వారా ఎంజిఎం హాస్పిటల్ కి తరలించడం జరిగింది. గాయపడ్డ కొమ్మరాజు సందీప్ (27) నిజాం పల్లె, సాదు ప్రదీప్ కుమార్ (32 )వెల్పూరు గ్రామము ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడం వల్ల ఇద్దరు వ్యక్తులకు తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయని తెలుసుకున్న 108 సిబ్బంది ప్రథమ చికిత్స అందిస్తూ ఎంజీఎం కు తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.





# ఎస్ఓ2 జీఎంను కలిసిన ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ సభ్యులు




**సమ్మె ప్రభావంతో బొగ్గు రవాణాలో**

**జాప్యం జరిగితే పర్మిట్లు పోయే ప్రమాదం**

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి జనవరి 11, మేజర్ న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కిరాయిలు పెంచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నుండి లారీ యజమానులు సమ్మె చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ది కాకతీయఖని కోల్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ వారు స్థానిక సింగరేణి ఎస్ఓ2 జీఎం కవీంద్రను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరాయిలు పెంచే విషయాన్ని కంపెనీలకు తెలియజేయడం జరిగిందని కిరాయిలు పెంచే విషయంలో తాము సానుకూలంగా ఉన్నప్పటికి కరోనా అనంతరం ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కిరాయిలు పెంచే విషయంలో కంపెనీల నుండి ఎలాంటి స్పందన లేదని స్పష్టం చేశారు. ఎస్ఓ2 జీఎం కవీంద్ర మాట్లాడుతూ సమ్మె వలన బొగ్గు రవాణాలో జాప్యం జరిగితే కంపెనీలు వేరే ప్రాంతాల నుండి బొగ్గు కొనుగోలు చేసే అవకాశం ఉందని అలా జరిగితే పర్మిట్ లు కోల్పోయే ప్రమాదం ఉందని అదే జరిగితే తాము కూడా బొగ్గును జెన్ కో తో ఇతర ప్రత్యామ్నాయాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. అటువంటి పరిస్థితులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా ఎస్ఓ2 జీఎం ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగపురి సమ్మయ్య గౌడ్, టీజీ తిరుపతి వేంకటాద్రి, వరలక్ష్మి గారపాటి చందు పాల్గొన్నారు.

# సంక్రాంతికి గాలిపటాలు ఎగరేసేటప్పుడు.. ఈ పొరపాట్లు చేయకండి

వెంకటాపురం నూగూరు జనవరి 11 సూర్య మేజర్ న్యూస్ : సంక్రాంతి అంటేనే సరదాలు, సంబరాలు, సంప్రదాయాలకు పర్యాయపదం. రైతులకు ఎంతో ముఖ్యమైన ఈ పండగ అంటే ఏ వయసు వారికైనా ఇష్టమే. అందుకే కొత్త సంవత్సరంలో అడుగుపెట్టగానే వచ్చే ఈ మూడు రోజుల పండగ కోసం ఏడాదంతా ఎదురుచూస్తారు తెలుగువారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వలస జీవులంతా సొంతూళ్లకు పయనవుతారు. భోగి, సంక్రాంతి, కనుమ ఒక్కో రోజు ఒక్కోలా ఆనందోత్సాహాలతో గడుపుతారు. చిన్నా పెద్దా అందరూ కలిసి తెలుగు లోగిళ్లను సందడిగా మార్చేస్తారు. అబ్బాయిలు భోగిమంటలు, కోడిపందేలు అంటూ బిజీగా గడిపేస్తే.. అమ్మాయిలు నేలంతా రంగురంగుల ముగ్గులతో కప్పేసి కనువిందు చేస్తారు. రకరకాల పిండివంటలు, విందు భోజనాలు, ఆటలపోటీలు, హరిదాసులు, డూడూ బసవన్నలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నెన్నో. వీటన్నింటిలోకీ ప్రత్యేకమైనది పతంగులు ఎగరేయడం. ఈ విషయంలో పెద్దలూ చిన్నపిల్లలుగా మారిపోయి గాలిపటాలు ఎగరేసేందుకు ఎగబడతారు. అంతా కలిసి ఆకాశాన్ని రంగుల హరివిల్లులా మార్చేస్తారు. అయితే, గాలిపటాలు ఎగురవేసేటప్పుడు తగినన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే సరదా కాస్త విషాదంగా మారే ప్రమాదముంది. కాబట్టి, పతంగులు ఎగిరేసేటప్పుడు ఈ విషయాలు మాత్రం అస్సలు మర్చిపోకండి..

గాలిపటాలు ఎందుకు ఎగిరేస్తారంటే.

సంక్రాంతి పండగప్పుడు ఎక్కడచూసినా పిల్లలు, పెద్దలూ కలిసి 'గాలిపటమా పద పద పద' అంటూ పతంగులు ఎగురవేస్తూ నింగికి కొత్త రంగులు



అద్దుతారు. అప్పుడు అందరి మొహాలు సంబరాల కాంతితో దేదీప్యమానంగా వెలిగిపోతుంటాయి. సంతోషం ఆకాశం అంచులకు మోసుకెళ్లడంతో ప్రత్యేక అనుభూతిని పొందుతారు. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసే ఈ పతంగులు ఎగరేయడం వెనక ఓ ఆరోగ్య రహస్యమూ ఉంది తెలుసా. జనవరిలో వచ్చే ఈ పండగ ముందు వరకూ అందరూ బయటికి రాకుండా ఇంట్లోనే ఉంటుంటారు. అందుకే తరచూ ఇన్ఫెక్షన్ల కలిగి జలుబు, జ్వరం వంటివి వస్తుంటాయి. గాలిపటాలు ఎగురవేసేటప్పుడు అందరూ ఆరుబయటకు తప్పక రావాల్సిందే. ఆ సంబరంలో మునిగిపోయిన ప్రతి ఒక్కరూ సూర్యకాంతి మీద పడుతున్నా లెక్కచేయరు. అందరికీ గాలిపటం ఎంత దూరం వెళ్లింది అనే దానిపైనే ధ్యాసంతా ఉంటుంది. అందువల్ల సూర్యరశ్మి నుంచి వచ్చే విటమిన్ డి పుష్కలంగా శరీరానికి లభించి ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తుంది. పక్కవాళ్ల కంటే ఎక్కువ ఎత్తుకు ఎగరేయాలి అనే తపన కూడా లక్ష్యాలను సాధించాలనే కసిని మనలో పెంపొదిస్తుంది.

గాలిపటాలు ఎగురవేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. మాంజా వల్ల చేతికి గాయం కాకుండా తొడుగులు ధరించాలి. మరీ ముఖ్యంగా నైలాన్, సింథటిక్తో తయారు చేసిన చైనా మాంజాలు అస్సలు వాడకండి. అవి పొరపాటున మెడకు చుట్టుకుంటే ప్రాణాలే పోతాయి.
2. గాలిపటాలు ఎగరేసేటప్పుడు చుట్టుపక్కల మనుషులు, ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్నారేమో గమనించుకుని జాగ్రత్తగా ఎగురవేయండి. ఎందుకంటే, కొన్నిసార్లు మాంజా వల్ల గాయమయ్యే ప్రమాదం ఉంది.
3. రోడ్లకు దగ్గరగా గాలిపటం ఎగరేయకండి. ఒక్కోసారి గాలిపటం వాహనాలకు అడ్డుపడి యాక్సిడెంట్లకు కారణం కావచ్చు.
4. విద్యుత్ తీగలకు, టెలిఫోన్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, టీవీ, రేడియో సిగ్నల్ ఏరియాలకు దూరంగానే పతంగులు ఎగురవేయాలి.
5. గుంపులు గుంపులుగా ఎయిర్పోర్టుకు సమీపంలో ఎగిరేయటం చాలా ప్రమాదం.
6. తుపాను వాతావరణంలో, ఈదురుగాలులు, ఎదురుగాలులు వీచేటప్పుడు గాలిపటాన్ని ఎగురవేయవద్దు.
7. కొన్ని సందర్భాల్లో గాలిపటం కిందపడినప్పుడు కుక్కలు లాక్కెళ్లిపోయే ప్రమాదముంది. కాబట్టి, సేఫ్ ప్లేస్ ఎంచుకోండి.
8. ఎక్కువ బరువున్న గాలిపటాలు పిల్లలకు ఇవ్వకండి.

# పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి

### వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్ ప్రతినిధి జనవరి11 మేజర్ న్యూస్ (సూర్య): ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా సంక్షేమ పథకాల అమలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి,లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఆర్థిక సహాయం అందించేందుకు లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలన్నారు.






ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తిచేయాలన్నారు.16వ నుండి 18వ తేదీ వరకు క్షేత్ర స్థాయిలో పరిశీలన పూర్తి చేసి,19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి,తుది జాబితాను 20వ తేదీ వరకు సమర్పించాలన్నారు.21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు.ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి,ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్ను బాధ్యత వహించేలా నియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్తో డేటాను సక్రమంగా పరిశీలించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ విజయలక్ష్మి,జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,డిఆర్డీఓ కౌసల్యాదేవి,ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి,ఉమారాణి, డిఎస్ఓ కిష్టయ్య,గృహ నిర్మాణ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### -ఎస్ ఐ టివిఆర్ సూరి

మంగపేట, జనవరి 11, సూర్య(మేజర్ న్యూస్):రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు అరికట్ట వచ్చని స్థానిక ఎస్ ఐ టివి ఆర్ సూరి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని ఆటో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి, ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ సూరి మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతీ వాహనదారులు గమనించాలని ఎస్ ఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్ ఐ సురేష్ , శ్రీకాంత్ , మహేష్, సివిల్ మరియు సిఆర్ పి ఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## ఆరె కులస్తుల సమస్యలు పరిష్కరించాలి



### ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు

### ఆరెకుల విద్యావంతుల వేదిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన నాగుర్ల

పరకాల, జనవరి 11, మేజర్ న్యూస్ సూర్య: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరె కులస్తుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఆరెకుల విద్యావంతుల వేదిక క్యాలెండర్ ను నాగుర్ల ఆవిష్కరించారు. ఆరెకుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగుర్ల హాజరై మాట్లాడుతూ ఆరె కులస్తులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అరెకుల విద్యావంతుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగె రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలె కృష్ణ, లడే శివ,జిల్లా నాయకులు నాగరాజు,శ్రీరామ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### సీఎం సలహాదారు

### వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేత



కేసముద్రం, జనవరి 11, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలంలో అర్హులైన జర్నలిస్టులకి ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుడు, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డికి టీయూడబ్ల్యూజే (ఐజేయు) స్టేట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ మెంబర్ బండి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కేసముద్రం మండలంలో చాలా ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న వర్కింగ్ జర్నలిస్టులకి ఇండ్ల స్థలాల కోసం అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకుంటున్నా ఇప్పటివరకు ఒక్కరికి కూడా స్థలం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్ల క్రితం జర్నలిస్టులకి ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించిన ప్పటికీ మొండి చేయి చూపిందన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో అర్హులైన జర్నలిస్టులకి ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని వేం నరేందర్ రెడ్డిని బండి సంపత్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వేల్పుల రాజేశ్వర్ రావు, దూదికట్ల రామాచారి, కొండ్రెడ్డి యాకూబ్ రెడ్డి, బండారు మధు, శాగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న 218 వ జయంతి





గూడూరు జనవరి 11 మేజర్ న్యూస్ (సూర్య) శనివారం రోజున స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న218 వ జయంతి సందర్భంగా మండల వడ్డెర సంఘం అధ్యక్షులు మల్లెపు శీను ప్రధాన కార్యదర్శి సూర శ్రీను మండల కేంద్రంలోని రహదారి సెంటర్లో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు సోషల్ మీడియా అధ్యక్షులు కొంచెపు సాంబయ్య,

ఓర్సు సూరయ్య, ఓర్సు దేవరాజు, సంపంగి రవి,రాపోల్ శ్రీను, రాపోలు లక్ష్మణ్, గిరిశెట్టి యక్కమూర్తి,కుంచపు మహేందర్,సంపంగి అఖిల్, ఓర్సు ధర్మేందర్, వల్లెపు సాంబయ్య, వల్లెపు సారంగం, గిరిశెట్టి ఎల్లయ్య, ఒర్సు మల్లయ్య, సూర దేవేందర్, సంపంగి వెంకన్న, వడ్డెర కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్కూల్ సెలవుల సమయంలో పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి

### -ప్రమాదలను నివారించండి

### ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి11,మేజర్ న్యూస్(సూర్య ):పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు.పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు.పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని ఈత నేర్పించా ల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు.మైనర్ లను బైక్ నడపమని చెప్పొద్దు. పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దు. ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా ఏర్పాటు చేయాలన్నారు.ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉండడం వల్ల అనర్థాలకు దారి తీస్తుంది. స్నేహితులతో కలిసి దూర ప్రాంతాలకు పంపవద్దన్నారు.ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలని తెలిపారు.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలన్నారు.కాలిగా ఉంచకుండా పిల్లలకు ఆసక్తి గల అంశాలపై (డ్యాన్సు, సంగీతం) అవసరమైన శిక్షణ ఇప్పించాలని,తల్లిదండ్రులు తమ పిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు.

# మహనీయులు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

### -అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి11, మేజర్ న్యూస్ (సూర్య ): మహనీయులు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు.శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర, ఆయన జీవిత చరిత్రను జిల్లా వెనుకబడి తరగతుల అధికారి చదివి వినిపించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరిం చుకోవాలన్నారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు.మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరిం చుకోవడం వల్ల వారు అందించిన స్ఫూర్తి, విలువలు తెలుస్తాయని అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రి టిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్వార్థ ప్రయోజనాలతో బ్రతికే సమాజంలో ఆనాటి కాలంలోనే ఆయన నిస్వార్థంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారని అన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసు కోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నరసింహస్వామి, జెడ్పీ సీ ఈ ఓ పురుషోత్తం, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాసరావు వడ్డెర సంఘం జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పలువురు బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర...






పరకాల రూరల్ జనవరి 11 మేజర్ న్యూస్:నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు శనివారం లక్నవరం, రామప్ప, గణపేశ్వరాలయం ,కట్టమ్మ దేవాలయం లను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ విజ్ఞాన విహారయాత్రలకు తీసుక పోవడం వలన వారికి పరిసరాల పైన, సంస్కృతి పైన, ప్రాచీన కట్టడాల పైన, ప్రకృతి పైన ప్రత్యక్ష అనుభూతి కలుగుతుందని ,శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందనీ,ఒత్తిడి గుండె జబ్బులు మరియు అధిక రక్తపోటుకు రాకుండా దోహదపడుతుందనీ,మానసిక ఆరోగ్యం మెరుగు పడిందనీ,మానసిక ప్రేరణను పెంచు తుందనీ,కుటుంబ సంబంధాలు మెరుగుపడతాయని,ఆనందాన్ని పెంచు తుందనీ,శ్రేయస్సును మెరుగు పరుస్తుందనీ సెలవులు పని భారం కారణంగా ఏర్పడే సమగ్రతను తగ్గిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఉపాధ్యాయులు బత్తుల రవీందర్ కంచరాజు కుమార్, రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన పోలీసులు









### మూలమలుపుల లో ముళ్లపొదల తొలగింపు

శాయంపేట, జనవరి 11,( సూర్య న్యూస్) : ప్రమాదాల నివారణకు ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి 353 పరకాల నుండి గూడెప్పాడు వెళ్లే మార్గంలో మూలమలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ పొదలు కమ్ముకొని ఉండటంతో శనివారం ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో పోలీసు బృందం జెసిబి సహాయంతో ముళ్లపదలను తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై పరమేష్ మాట్లాడుతూ పరకాల నుండి హనుమకొండ కు వెళ్లే 353 జాతీయ రహదారి ఇరువైపులా మూల మలుపుల వద్ద ముళ్ళ పొదలు ఉండటంతో తరచుగా ప్రమాదాలు జరుగుతుండడంతో ప్రమాద నివారణ చర్యలు చేపట్టి ముళ్లపదలను తొలగించడం జరిగిందన్నారు. వాహనదారులు మూలమలకుల వద్ద అధిక వేగంతో వెళ్లకుండా నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. ఎస్సై పరమేష్ చేసిన మంచి పనికి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# భారతదేశ మాజీ ప్రధాని

# స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి 59 వ వర్ధంతి వేడుకలు



కాజీపేట డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లో తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి 59వ వర్ధంతిని పురస్కరించుకుని కాజీపేట (ఈ ఎల్ ఎస్) ఎలక్ట్రిక్ లోకో షెడ్ రైల్వే క్వార్టర్స్ లో గల లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి గడిచి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ విచ్చేసి లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, మన భారతదేశానికి రెండవ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని నిస్వార్ధానికి, నిజాయితీకి ఆయనే పెట్టిన పేరని, దేశానికి సరిహద్దులలో దేశ రక్షణ కోసం కాపులాగా ఉండే జవాన్ ఎంత ముఖ్యమో... ఈ దేశ ప్రజల ఆకలి తీర్చడానికి అహర్నిశలు రైతు ఎండనక... వాననక... శ్రమించి అన్నదాతగా నిలబడుతున్నాడు అందరికి ఆకలి తీరుస్తున్నాడు. కాబట్టి, జవాన్ మరియు రైతు దేశానికి వెన్నుముక లాంటి వాళ్ళని జై జవాన్...! జై కిసాన్...!! నినాదంతో జవాన్ల ను రైతులను ప్రోత్సహించారని, ఈ దేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఒక సొంత ఇల్లు కూడా నిర్మాణం చేసుకోలేదని నిజాయితీపరుడి గురించి ఈరోజు యువతకు ఈ సమాజానికి తెలియాలని ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అదేవిధంగా రైల్వే జేఏసీ చైర్మన్ కోండ్ర నర్సింగరావు మాట్లాడుతూ మన దేశ ప్రథమ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో భారతదేశ ప్రథమ రైల్వే శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు శాస్త్రి తల్లికి శాస్త్రి ఈ విదంగా చెప్పారు... నాకు రైల్వే ఉద్యోగం వచ్చిందని చెప్పారు, కొంతకాలం తర్వాత అలహాబాదులో రైల్వే కార్మికులతో కార్మిక సభ ఏర్పాట్లు జరుగుతుండగా ముఖ్య అతిథిగా రైల్వే మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి అక్కడికి రావాల్సి ఉండగా... దానికి ముందుగానే శాస్త్రి తల్లి అట్టి సభకు విచ్చేసి అక్కడ ఉన్న రైల్వే ఉద్యోగులను మందలించి మాట్లాడుతూ... మా కుమారుడు కూడా రైల్వే ఉద్యోగిగా ఇక్కడే పనిచేస్తున్నారు... మీలో కనిపించడం లేదు ఒకసారి పిలుస్తారా అని ఆమె అక్కడున్న రైల్వే ఉద్యోగులను అడగగా... అక్కడున్న రైల్వే ఉద్యోగులు, అమ్మ మీరు ఎవరు? మీ కుమారుడి పేరు ఏంటి? అని వారు అడగడంతో... శాస్త్రి తల్లి బాబు మా అబ్బాయి పేరు లాల్ బహదూర్ శాస్త్రి ఇక్కడే రైల్వే ఉద్యోగిగా పని చేస్తున్నాడు అని చెప్పడంతో... ఆవాక్కైనా రైల్వే ఉద్యోగులు ఈమెకు వారి కుమారుడు రైల్వే మంత్రి అని తెలిసి కూడా కావాలనే ఈ విధంగా మాట్లాడుతుందేమో అనుకుని కొంతసేపటి తరువాత ఆ కార్యక్రమానికి విచ్చేసినటువంటి లాల్ బహదూర్ శాస్త్రి దగ్గరికి ఆమెను తోడుకొని వెళ్లి సార్ ఏమే మి తల్లి అని చెప్పారు. మీరు రైల్వే ఉద్యోగం చేస్తున్నారు అని మాకు చెప్పారు. నిజంగా ఈమే మీ తల్లి గారేనా అని రైల్వే కార్మికులు అడుగగా... శాస్త్రి వాళ్ళ అమ్మను దగ్గరికి తీసుకుని అమ్మ నువ్వు ఇక్కడికి ఎందుకు వచ్చావు... రైల్వే కార్మికుల సభగదా... మీ వయసుకు మీ శరీరం సహకరించదు ఇక్కడ ఈ సభ ముగించేసరికి చాలా సమయం పడుతుంది, కాబట్టి క్షేమంగా ఇంటికి వెళ్ళమని ఇంటికి పంపించి తదనంతరం ఆయన ప్రసంగంలో... నిజంగా ఆమె మా తల్లిగారే... మా తల్లి కి నేను రైల్వేమంత్రిని ఆమెకు చెప్పలేదు అలా చెప్పి ఉంటే మా బంధువులు, మా గ్రామస్తులు, ఆ సహచరులు, రైల్వే శాఖలో ఉద్యోగాల కోసం కానీ... ఇతరాత్రా పనుల కోసం గానీ... మా అమ్మ వద్దకు వచ్చి మీ అబ్బాయికి చెప్పి ఈ పని ఆ పని చేయించగలరు అని అడిగితే... ఒకవేళ మా అమ్మ ఈ పని చేసి పెట్టమని అడిగినప్పుడు తల్లి మాట తీసేయకుండా నేను ఆ పని చేసి పెడితే... నేను నిజాయితీగా ఈ శాఖను చేపట్టడం లేదని నా అంతరాత్మ నన్ను ఎప్పుడు ప్రశ్నిస్తుందని, అందుకే మా అమ్మకి నేను రైల్వే మంత్రిని అని చెప్పలేదని ఆ సభలో ఈ విధంగా శాస్త్రి చెప్పడం వారి నిలువెత్తు నిజాయితీకి నిదర్శనమని కొండ్ర నర్సింగరావు కొనియాడారు. తదనంతరం ఎక్కడికి విచ్చేసిన వారందరూ లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహ ముందు రెండు నిమిషాలు మౌనం పాటించి జోహార్... జోహార్... లాల్ బహదూర్ శాస్త్రి కి జోహార్...! అమర్ రహే... అమర్ రహే... లాల్ బహదూర్ శాస్త్రి అమర్ రహే...!! అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్ అధ్యక్షత వహించగా వందన సమర్పణ గుర్రపు సుధాకర్ రావు చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే జేఏసీ బృందం పి రమేష్, ఏప్నేజర్, జి.భాస్కర్, డి. రవీందర్, సాయిరాజ్, బి. మాధవరావు, సేవ పురస్కార్ అవార్డు గ్రహీత టెక్నీషియన్ తప్పెడ ప్రవీణ్, నవీన్, కరుణాకర చారి, నాగపురి రాజయ్య, ఎం.సురేష్ కుమార్, సదాశివరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప నామస్మరణతో మారు మ్రోగిన శ్వేతార్క ఆలయం



కాజీపేట డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేటలోని విష్ణుపురంలో గల స్వయంభు శ్రీ శ్వేతార్క పూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు అయ్యప్ప దీక్ష స్వాములు మండలం రోజులపాటు భక్తిశ్రద్ధలతో దీక్ష పాటించి అయ్యప్ప ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. అయ్యప్ప దీక్ష గురు స్వామి గొలనకొండ శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదలు దేవాలయంలో కొలువైఉన్నటువంటి హరిహరసుత అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకము పంచవర్ణాభిషేకము నిర్వహించుకొని అనంతరం ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేష అష్టోత్తర శతనామావళి పూజ చేసి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం దేవాలయంలో ఉన్నటువంటి అన్నపూర్ణ భవన్లో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అయ్యప్ప దేవాలయ ఇంచార్జ్ చొక్కారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు జయమ్మ, ఉమాదేవి, మంజుల, నాగమణి, తుమ్మ శ్రీనివాస్, మహేష్ రెడ్డి, పాక పవన్, వరికోల్ సాయి తేజ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



తరిగొప్పుల జనవరి 11 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని అక్కరాజు పల్లి గ్రామానికి చెందిన రెయిన్బో యూత్ అధ్యక్షులు అంకం రాజు ఆధ్వర్యంలో శనివారం రోజున స్థానిక ఎమ్మెల్యే పల్లారా రాజేశ్వర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు అనంతరం వారు మాట్లాడుతూ అక్క రాజు పల్లి గ్రామంలో రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలను ఎమ్మెల్యేకు వివరిస్తూ మా గ్రామానికి ఒక ఫ్రీజర్ బాక్స్ మరియు స్మశానరత వాహనాన్ని అందించాలని ఎమ్మెల్యే గారికి వినతిపత్రం అందించారు ఈ విషయం పట్ల వారు సానుకూలంగా స్పందిచారు ప్రతి మండలానికి రెండు వాహనాలతో పాటు ఫ్రిడ్జ్ లు అందిస్తామని తెలిపారు వీరు సేవలను గుర్తించిన ఎమ్మెల్యే గారు యూత్ అధ్యక్షులు అంకం రాజును శాలువాతో సన్మానించారు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న యూత్ సభ్యులను అభినందించారు ఈ లాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించి ప్రజల మన్నలు పొందాలని సూచించారు

## పాఖాల ఆడిటోరియంలో ప్రజలకు ఆటవిడుపు ఎప్పుడో.?

### నర్సంపేట మున్సిపాలిటీలోని 8 వ వార్డులో ప్రారంభానికి నోచుకోని పాఖాల ఆడిటోరియం సందర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, జనవరి 11, మేజర్ న్యూస్ ( సూర్య): నర్సంపేట పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆనాడు టి యు ఎఫ్ ఐ డి సి ఓ నుండి నర్సంపేట పట్టణ ,నియోజకవర్గ ప్రజల సౌకర్యంలకు పెళ్లిళ్లకు ఇతర కార్యక్రమాలకు తక్కువ ధరకే ఏసీ ఆడిటోరేడియం తీసుక రావాలని, సంస్కృతి సంప్రదాయాలకు నిలవుగా అందుబాటులో ఉండాలని ,రాష్ట్ర,జిల్లా స్థాయి అధికారిక రివ్యూలు, సభలు, సమావేశాలు, సంస్కృతిక కార్యక్రమాలు తదితర సమావే శాలకు సెంట్రల్ ఏసీతో కూడినటువంటి ఆడిటోరియాన్ని ఆనాడు నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు 95 శాతం పనులు పూర్తి చేశాం కానీ నేటికీ పూర్తి కాలేదు అని అసంపూర్తిగా పనులతో నిలిచిపోయిన పాఖాల ఆడిటోరియం నీ సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సంధర్భంగా మాట్లాడుతూ గెలిచిన ఎంఎల్ఏ కానీ గెలిచినటువంటి ముఖ్యమంత్రి కానీ ఇటు కన్నెత్తి చూడలేదు. 14 నెలలు అవుతుంది ఇప్పటి వరకు ఆనాడు ఏ స్థితిలో ఉందో అదే స్థితిలో ఉంది ఒక్క అంగుళం కూడా పని ముందుకు జరగలేదు అని అన్నారు. 6 కోట్ల 50 లక్షల రూపాయిలు ఖర్చు పెట్టినా ప్రజలకు అందుబాటులోకి తీసుకురాక పోవడంతో కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి మీద దృష్టి లేదు కాంట్రాక్టుల పైన దృష్టి ఉన్నది అర్థం అవుతుంది అన్నారు. నిధులన్నీ కూడా దొంగ జీవో లు అని దుష్ప్రచారం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇవాళ టెండర్ల రూపంలో వాళ్ళ సొంత ఏజెన్సీ తో ఎంఎల్ఏ గారూ ఎలా పనులు చేస్తున్నారు. నర్సంపేట పట్టణంలో దాదాపు 50 కోట్ల రూపాయల నిధులు ఇప్పటివరకు ఖర్చు పెట్టకుండా కేవలం ఆ టెండర్లు ఎలా దక్కించుకోవాలి అనే దాని పైన దృష్టి పెట్టి నారు తప్ప ఇప్పటివరకు ప్రజలకు ఉపయోగపడే పనుల పట్ల ఒక్క సమీక్ష లేదు, జిల్లా యంత్రాంగానికి పట్టింపు లేదు, జిల్లా కలెక్టర్ గారు కూడా ఒక్కసారి కూడా ఇటువైపు చూడలేదు నిధులకి చైర్మన్ అయినా కలెక్టర్ గారు ఈ మధ్య నేను అడుగుతే ఆశ్చర్యకరంగా సమాధానం చెప్పారు .ఇప్పటికైనా నిధులు ఖర్చు పెట్టాలి పేదవర్గాలకు అన్ని అందుబాటులోకి తీసుకురావాలి, ముఖ్యంగా నర్సంపేట పట్టణ అభివృద్ధి పైన ప్రత్యేక దృష్టి పెట్టాలి లేకపోతే ఎక్కడెక్కడైతే పనులు ఆగిపోయి ఉన్నాయో (,ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్, ఫిష్ మార్కెట్,పార్క్) ఆ పనులు దగ్గర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు , జిల్లా అధ్యక్షులు , కౌన్సిలర్స్, పట్టణ కార్యదర్శి, వార్డు అధ్యక్షులు, పట్టణ మరియు యూత్ కమిటీ బాధ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు ,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులు అందజేసిన మాజీ వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి



**శాయంపేట, జనవరి 11, ( సూర్య న్యూస్) :** రైజింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో శాయంపేట మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా శాయంపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి శనివారం క్రీడా మైదానాన్ని సందర్శించి రైజింగ్ స్టార్ యూత్ క్రీడాకారులకు లోయర్ టీ షర్టులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు విద్యతోపాటు క్రీడలలో పాల్గొంటే ఆరోగ్యంగా ఉంటారని,యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలలో గెలుపోటములు సహజమని క్రీడా స్ఫూర్తితో స్నేహపూరిత వాతావరణం లో క్రీడలు ఆడాలని క్రీడాకారులకు తెలిపారు. క్రీడాకారులు స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వినుకొండ శంకరాచారి, మైలారం మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్,మాజీ ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, బిఆరెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్,గ్రామ శాఖ అధ్యక్షులు గాజే రాజేందర్,
యూత్ నాయకుడు బెరుగు రాకేష్,రైజింగ్ స్టార్ యూత్ నాయకులు నాగుల కళ్యాణ్, మురహరి,సూర్య,బాసని అఖిల్,బాల్నే నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు మేము పాటించము.






### విజ్ఞంహై స్కూల్, సెయింట్ మేరీ స్కూల్లో సెలవులలో తరగతులు

### జిల్లా విద్యాశాఖ అధికారికి, మండల విద్యాశాఖ అధికారికి సమాచారం.

### అధికారుల తీరును నిరసిస్తూ ఎ బి ఎస్ ఎఫ్, టి డి వి వి , ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో స్కూల్ ముందు నిరసన

నర్సంపేట, జనవరి 11, మేజర్ న్యూస్ (సూర్య):సంక్రాంతి పండుగ సెలవులు ప్రభుత్వం ప్రకటించిన తరగతులు నిర్వహిస్తున్నారు అని తెలిసివిజ్ఞంహై స్కూల్, సెయింట్ మేరీ స్కూల్ ముందు నిరసన తెలియచేశారు విద్యార్థి సంఘాలు. అనంతరం ఎ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ , టి డి వి వి జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఉన్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వం ఇచ్చిన సంక్రాంతి సెలవులపై ఆదేశాలు పాటించకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారని ఇట్టి విషయంపై సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారికి, మండల విద్యాశాఖ అధికారికి సమాచారం అందించిన కూడా పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు. ఇది కాక ప్రభుత్వ అధికారులు ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలకడం దేనికి సంకేతం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులు 11.01.2025 రోజు నుండి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాల సైతం సెలవులు ప్రకటించక దానికి భిన్నంగా పై రెండు స్కూల్లు నడిపిస్తూ విద్యార్థుల స్వేచ్ఛను హరిస్తున్న ప్రైవేట్ స్కూల్స్ గుర్తింపు రద్దుచేసి శాఖపరమైన చర్యలు తీసుకొని విద్యార్థుల హక్కులను కాపాడాలని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలకు తొత్తుగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ నిబంధనలు పాటించని స్కూల్లో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# స్వతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

## పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, జనవరి 11,మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణానికి చెందిన వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న 218జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి వడ్డెర కులస్తులకు జయంతి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రమంతా వారి జయంతిని అధికార పూర్వకంగా జరుపుకుంటున్నారు అని అన్నారు .వడ్డెర సంచార జాతి కులమునకు చెందిన వడ్డెర ఓబన్న రేనాటి ప్రాంతంలో ఈయన జన్మించారు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాట పోరులో సైన్యాధ్యక్షుడుగా వడ్డెర ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను చరిత్రలో మర్చిపోదు అని అన్నారు .వడ్డెర్లకు భయం లేదు అని తన వీరోచిత పోరాటం నిరూపించాడు. వడ్డే ఓబన్న నరసింహారెడ్డి కి ముఖ్య అనుసరుడుగా తన నాయకుడిని మరియు అతని కుటుంబాన్ని కూడా కాపాడడంలో ముఖ్యపాత్ర పోషించారు . ఓబన్న వడ్డెర జాతికే కాదు సభ్య సమాజం గర్వించదగ్గ వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు ఓర్సు తిరుపతి,15వ వార్డు కౌన్సిలర్ ఓర్సు అంజలి అశోక్ , ఓర్సు సాంబయ్య, దారంగుల కొమురయ్య, ఓర్సు నాగరాజు , ఓర్సు మల్లయ్య ,వల్లపు విష్ణు, శివరాత్రి నాగరాజు, ఓర్సు వెంకన్న, ఓర్సు ముత్తయ్య, ఓర్సు నాగరాజు, ఓర్సు ఇద్దయ్య, సంపంగి సాయిలు, ఆలకుంట మురళి, సంపంగి రాజు, రాపోలు వెంకటస్వామి, రాపోలు బాబు, రాపోలు లీల ఓర్సు సాయమ్మ ,ఓర్సు స్వరూప , ప్రజాప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానందుని జయంతి ఉత్సవాలు




హసన్పర్తి, జనవరి 11, మేజర్ న్యూస్ (సూర్య). భారతీయ యువజన దినోత్సవం , స్వామి వివేకానంద జయంతి ఉత్సవం పురస్కరించుకొని స్థానిక డఫ్ డైల్స్ ప్లేవే స్కూల్లో శనివారం ఉత్సవాలు జరిగినాయి. ఈ కార్యక్రమానికి భారత వికాస పరిషత్ వరంగల్ శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ జి. సుధీర్ కుమార్ , కార్యనిర్వాహక సభ్యులు శ్రీ రామానుజన్, పలివేల వివేకానందగా ప్రసాద్ అతిధులుగా హాజరయ్యారు. డఫ్ఫొ డైల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రామారావు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద గొప్పతనాన్ని ఒక దేశభక్తుడిగా, ఒక సన్మార్గుడిగా, ఒక ధార్మికుడిగా, స్వామి ఎలా జీవించాలో వివరించారు. అనంతరం డాక్టర్ సుధీర్, రామానుజం లు మాట్లాడుతూ.. స్వామి వివేకానందుని ఆశయాలను జీవిత విధానాన్ని స్వామి బాల్య జీవితాన్ని స్వామి ఎదుర్కొంటున్న అనుభవాల్ని విదేశాల్లో స్వామి పర్యటనల విశేషాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్వామి వివేకానంద నినాదించిన సూక్తులు చాలఅబ్బురపరిచాయి. అనంతరం భారత వికాస పరిషత్ కార్యవర్గ సభ్యులు పలివెల వివేకానంద ప్రసాద్నేటి యువత విద్యార్థిని విద్యార్థులు స్వామి వివేకానంద చెప్పిన బాటలలో అనుసరించిన విధానంలో ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాగ్దేవి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు



ఇనుగుర్తి, జనవరి 11, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాలలోని కరస్పాండెంట్ మరియు ఉపాధ్యాయులు శనివారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను పాఠశాల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా విద్యార్థుల తల్లులకు రంగవల్లి ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు.రైతులు తాము పండించినటువంటి పంటలు సమృద్ధిగా పండి ధాన్యం ఇంటికి చేరిన తర్వాత రైతులు సంతోషంగా జరుపుకునేటువంటి పండుగ సంక్రాంతి అని అన్నారు.ముగ్గుల పోటీలో గెలుపొందిన ప్రధమ,ద్వితీయ,తృతీయ విజేతలకు చీరలను మరియు పలువురికి ప్రోత్సాహక బహుమతులను కూడా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాదిగల దమ్మేంటో చూపెడతాం

**- అసెంబ్లీ సాక్షిగా సిఎం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి**
**- లేదంటే మాదిగల ఆగ్రహానికి గురికాక తప్పదు**
**- ఈనెల 19న హనుమకొండ జిల్లాలో వెయ్యి గొంతులు లక్షలు డప్పుల సన్నాహా మహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం**
**- ఈ నెల 19 న మందకృష్ణ మాదిగ రాక**
**- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ**



కమలాపూర్ జనవరి 11 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ళ రాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును ఏకీభవించి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే ఎస్సీ వర్గీకరణ చేసిన రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ చేస్తామని చెప్పి నెలలు గడుస్తున్న ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి స్పష్టమైన వైఖరిని తెలియజేయకపోవడంతో ఎమ్మార్పీఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధానికి సిద్ధమైందని అన్నారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈ నెల 19న హనుమకొండ జిల్లా కేంద్రంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహక ప్రదర్శనకు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం మండలంలో ఉన్న మాదిగలంతా పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ డబ్బులతో రావాలని పిలుపునిచ్చారు. మాదిగల దమ్మేంటో చూపించే సమయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ, జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇసంపల్లి రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి ప్రభాకర్ మాదిగ, మండల నాయకులు పోడేటి మొగిలి మాదిగ, ఆకునూరి సారంగం మాదిగ, అంకిళ్ల రాజమల్లు మాదిగ, రామంచ దేవానందం మాదిగ, కొయ్యడ రాములు మాదిగ, అంబటి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్వేతార్కలో వైభవంగా జరిగిన కుడారై పూజలు



కాజీపేట డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) వైష్ణవులు విష్ణుమూర్తికి ఎంతగానో పూజించే మాసం. ఇతను ఈ మాసంలో దేవాలయంలో కొలువై ఉన్నటువంటి కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి వారికి ఉదయం ప్రాతక్కాల సమయంలో స్వామివారికి కుడారై ప్రసాదాన్ని 108 గంగాలలో స్వామివారికి నివేదన చేయడం జరిగింది. దేవాలయ ఇన్చార్జ్ హరిపురం రవీంద్రనాథ్ సునంద ఆధ్వర్యంలో వైష్ణవ దేవాలయ అర్చకులు టం టం దయాకర్ స్వామి నిర్వర్యంలో ఈ యొక్క పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు భక్తులు ఎక్కువగా పాల్గొని తిరుప్పావై పాశురాలను చదివి ఆ యొక్క కుడారై ప్రసాదాన్ని స్వీకరించారు. ఇందులో ఉమారాణి, అరుణా, దేవి, లక్ష్మీ, కల్పన, భాగ్యలక్ష్మి, రజిత, లక్ష్మీ, శీనమ్మ, సుజాత, కవిత, సుప్రజ, రాజిరెడ్డి, అరుణ్ రెడ్డి, రాంప్రకాష్, దేవాలయ అర్చకులు హరికృష్ణ స్వామి మనోజ్ త్రిపాఠి పాల్గొన్నారు.

# పద్మాక్షి కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్



**హనుమకొండ ఏసిపి కె దేవేందర్ రెడ్డి**

హన్మకొండ ప్రతినిధి, జనవరి 11, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ స్టేషన్ పరిధిలోని పద్మాక్షి కాలనీలో శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఏసీపి ఆధ్వర్యంలో హనుమకొండ పోలీసులు కార్డెన్ అండ్ సర్చ్ కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలు, నేరాల నివారణకు చాలా కీలకమైన కార్యక్రమని, మేము ఈ తరహా ఆపరేషన్లను సజావుగా నిర్వహించడానికి పక్కాగా ప్రణాళికలు తయారు చేస్తామన్నారు. ప్రజల సహకారం చాలా కీలకమైనది, అందరి సహాయంతో శాంతి భద్రతలను కాపాడగలుగుతాము అని తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ ఎస్ హెచ్ ఓ వై సతీష్, కే యూ సి ఎస్ హెచ్ ఓ ఎస్ .రవి, సుబేదారి ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ సబ్ డివిజన్ లోని సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం





### డాక్టర్ బి రవీంద్ర నాయక్

### డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్

### ప్రజల ఆరోగ్య సేవలపై ఉద్యోగుల పాత్ర ప్రాముఖ్యమైనది

వరంగల్ ప్రతినిధి జనవరి11 మేజర్ న్యూస్(సూర్య) వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ఐఎంఏ హాల్ వరంగల్ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు అద్యక్షతన డాక్టర్ బి రవీంద్ర నాయక్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ రవీంద్ర నాయక్ ప్రోగ్రాం అధికారుల నుండి నివేదికలు తెలుసుకొని జిల్లాలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై, చేయవలసిన సేవలపై, ఉద్యోగుల పాత్ర పై, విశ్లేషణాత్మకంగా వివరించారు.సామాజిక ఆరోగ్య అధికారుల పాత్ర వారు సమాజానికి,తోటి ఉద్యోగ బృందంతో సమన్వయముగా పనిచేయడంలో సంతృప్తికరంగా లేదని దానిని సరిదిద్దుకొని జాతీయ,రాష్ట్రీయ,ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ తన పరిధిలోని సిబ్బందిని ప్రోత్సహించి, తగిన ఫలితాలు రాబట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖలో మాతా శిశు సంరక్షణ ,సంక్రమిత వ్యాధులు అసంక్రమిత వ్యాధులు,ఇమునైజేషన్, లెప్రసీ ,టీబి మొదలగు కార్యక్రమాలలో ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు అందిస్తున్న సేవలకు అదనంగా సూపర్వైజర్ సిబ్బంది సమన్వయ పరుచుకోవడంలో విఫలమవుతున్నారని అన్నారు.వారు వారి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు ఉంటాయని తెలిపారు.లెప్రసీ కార్యక్రమం గురించి సిబ్బంది అందిస్తున్న సేవల గురించి మిగతా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా మాస్ మీడియా ద్వారా ఇన్ఫర్మేషన్,ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్, బిహేవియరల్ కమ్యూనికేషన్ ద్వారా ప్రజలను ఆరోగ్య సమస్యలకు గురికాకుండా చేయడానికి జిల్లా ఉప మాస్ మీడియా అధికారి ద్వారా సిబ్బంది సమన్వయ పరచుకొని ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. జిల్లాలో ప్రజలకు గతంలో కోవిడ్ 19 సమయములో మన సేవల విలువ తెలుసని అంతకంటే రెట్టింపు సేవలందించాలని కోరారు.డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అందరము సమన్వయంతో పని చేస్తామని ,మీరిచ్చిన సూచనలను సిబ్బందికి వివరించి ఉన్నత ఫలితాలు రాబట్టి ఆరోగ్య జిల్లాగా మారుస్తామని తెలిపారు. కార్యక్రమం అనంతరం వివిధ క్యాడర్ల సిబ్బంది డి హెచ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ పద్మశ్రీ ,డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్ వైద్యాధికారులు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ జ్ఞాన సుందరి ,ఎస్ ఓ విజయలక్ష్మి ,డి పీ ఎంవోస్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ మూడో వార్షికోత్సవ వేడుకలు





### ముఖ్యఅతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

హనుమకొండ ప్రతినిధి, జనవరి 11, మేజర్ న్యూస్ సూర్య: మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ మూడో వార్షికోత్సవ వేడుకలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్(65) పరిధిలోని ఎల్లాపూర్ గ్రామ సమీపంలో గల మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ మూడవ వార్షికోత్సవ వేడుకలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల మార్చ్ ఫస్ట్ నడుమ పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల యాజమాన్యంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందజేయాలనే ఆలోచనతో తమ శక్తినంత ధారపోసి ఖర్చుకు వెనకాడకుండా కార్పొరేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారని అన్నారు. మాంటిస్సోరి అంటే లెర్నింగ్ అండ్ కొలాబరేటివ్ ప్లే అని విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలకు ఉపాధ్యాయుల బోధనలు తోడ్పాటు చేసుకుని విజయ పరంపర దిశలో అడుగులు వేయాలని ఆకాంక్షించారు. తను ఎక్కువగా ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్, మెడికల్ అండ్ హెల్త్, అగ్రికల్చర్ తర్వాత డెవలప్మెంట్ చూస్తానని అలాగే తన గెలుపుకి అందరి సహకారం ఆశీర్వాదంతోనే సాధ్యమైందని అన్నారు. పిల్లలు సన్మార్గంలో నడవాలంటే తొలుతా తల్లిదండ్రులు వారి తర్వాత ఉపాధ్యాయులు విద్యార్థుల నడవడికను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పక్కదారి పట్టకుండా చక్కదిద్దాలని అన్నారు. విద్యార్థులు కూడా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన త్రోవలో నడవాలని ఫిజికల్ గా ఎమోషన్ కాకూడదని వారి మాట విన్నప్పుడే మీరు అత్యున్నత స్థాయికి చేరుకుంటారని దేశానిర్దేశం చేశారు. విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జోస్ నేదుముద్దీన్, స్కూల్ అధ్యక్షులు గండ్ర సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి -ఎస్సై శ్రీదేవి



తరిగొప్పుల. జనవరి 11 మేజర్ న్యూస్ సూర్య వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎస్సై శ్రీదేవి అన్నారు. శనివారం రోజున మండల కేంద్రంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా గాంధీ విగ్రహం దగ్గర వాహన దారులకుఅవగాహన కార్యక్రమన్ని కల్పించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సైశ్రీదేవి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని పదేపదే వాహనాలను ఓవర్టేక్ చేయవద్దని సూచించారు వాహనాలు నడిపే సమయంలో ఫోన్ మాట్లాడవద్దని మూలమలపుల వద్ద జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటారని తెలిపారు చిన్న చిన్న తప్పిదాల వల్ల ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు దీనివల్ల కుటుంబం పెద్దదిక్కును కోల్పోతుంది అన్నారు వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, శ్రీనివాస్, కనకరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు

### పండగకి ఊరెళ్తున్నారా అయితే జాగ్రత్త



కాజీపేట డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఆదేశానుసారం కాజీపేట పట్టణ ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి కాజిపేట్ పట్టణ ప్రజలకు కొన్ని సూచనలు ఇచ్చారు. పండగలకు ఉళ్ళకని వెళ్లే ప్రజలు ఇంటి భద్రత గుర్తించి కొన్ని ఖచ్చితమైన సూచనలు కచ్చితంగా పాటించాలని, ఊరుకు వెళ్లే ముందు పేపర్, పాల ప్యాకెట్ వాళ్ళని మీరు వచ్చేవరకు రావద్దని చెప్పండి. ఇంట్లో విలువైన వస్తువులు ఉంచకుండా లాకర్లలో పెట్టండి. మీ %జజ% కెమెరాలు పనిచేస్తున్నయో లేవో చెక్ చేసుకోండి. ఇంటి ఆవరణలో/హాల్లో లైట్ వెలిగేలా చూడండి. ఇంటి ముందు ప్రతిరోజూ శుభ్రం చేయమని పనివాళ్ళకు, ఇరుగుపొరుగు వారికి చెప్పండి. మీరు ఊరు వెళుతున్నప్పుడు ముందస్తు సమాచారం స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని కాజీపేట ఇన్స్పెక్టర్ వై సుధాకర్ రెడ్డి తెలియజేశారు.

### కన్నూరు సైక్లింగ్ క్లబ్ కేరళ వారి మెడల్ మరియు ప్రశంస పత్రాన్ని అందుకున్న మడికొండ హెడ్ కానిస్టేబుల్ జయరాజు



కాజీపేట డిసెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలం పరిధిలోని మడికొండ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గుండబాతిన జయరాజ్ ప్రతినెల తన సొంత డబ్బులతో ఒక పేదవారికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను ఇవ్వడం, రక్తదానాలు చేయటం, కంటపడ్డ పేదవారిని ఆదుకోవడం ఇలాంటి సామాజిక సేవలను గుర్తించి కొన్ని సంస్థలు మెడల్స్ ని ప్రశంసా పత్రాలని అందించాయి. ఈ క్రమంలో కేరళ రాష్ట్రంలోని కన్నూరు సైకిల్ క్లబ్ వారు నిర్వహించిన సైక్లింగ్ లో గుండబాతిన జయరాజ్ పాల్గొని, నవంబర్ 16 నుండి డిసెంబర్ 15 వరకు 30 రోజులు లలో వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేయగా కేరళ రాష్ట్రానికి చెందిన కన్నులు సైక్లింగ్ క్లబ్ వారు జయరాజుకి సర్టిఫికెట్ తో పాటు మెడల్ ని పోస్ట్ ద్వారా అందజేయడం జరిగింది. ఈ సర్టిఫికెట్ ని మెడల్ ని వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) తిరుమల రావు చేతుల మీదుగా నేడు అందుకున్న మడికొండ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గుండబాతిన జయరాజుకి మెడల్వేసి, సర్టిఫికెట్ అందజేసి ప్రశంసించడం జరిగింది.

# మత్స్య కారుల జిల్లా సదస్సును జయప్రదం చేద్దాం

## గాల్లో కలిసిన గీత కార్మికుని ప్రాణాలు



హన్మకొండ ప్రతినిధి, జనవరి 11, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండలోని గోపాల్ పూర్ ప్రాంతంలో దారుణమైన సంఘటన చోటు చేసుకుంది. వయో వృద్ధుడు అయిన గీత కార్మికుడు బైరగోని యాదగిరి (59) తాటిచెట్టు పైకి ఎక్కి, గుండెపోటుకు గురై అక్కడే మృతిచెందాడు.గత కొన్ని రోజులుగా పరిమళ కాలనీలో కల్లుగీస్తున్న యాదగిరి రోజులాగే తాటిచెట్టు పైకి ఎక్కి కల్లుగీస్తుండగా ఇంతలోనే అతనికి గుండెపోటు రావడంతో తాటిచెట్టు పైనే కుప్పకూలాడు.గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ప్రాథమిక సమాచారం ప్రకారం ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు, కానీ పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. యాదగిరి కుటుంబ సభ్యులు కూడా ఈ దురదృష్టకర ఘటనపై తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## హనుమాన్ నగర్‌లో ఘనంగా లాల్ బహద్దూర్ శాస్త్రి కి నివాళి



హసన్పర్తి, జనవరి 11, మేజర్ న్యూస్ (సూర్య). గ్రేటర్ వరంగల్ 5 వ డివిజన్ లోని హనుమాన్ నగర్ ఫేజ్ 1 కాలనీ లో శనివారం భారత దేశ రెండవ ప్రధానమంత్రి, స్వాతంత్ర సమర యోధుడు, భారత రత్న అవార్డు గ్రహీత లాల్ బహద్దూర్ శాస్త్రి 58 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిఆర్ ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం లో కీలక పాత్ర పోషించారు. జై జవాన్, జై కిసాన్ నినాదం తొ దేశాన్ని సైనిక పరంగా వ్యవసాయ పరంగా పటిష్ట పరిచిన మహనీయులు లల్ బహద్దూర్ శాస్త్రి అని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానికులు మొట్ల మానో హార్, శ్రీనివాస్, సిరిమల్లె ప్రవీణ్, సాదుల సంతోష్ , రాజయ్య, రాజ్ కుమార్, వెంకటేష్, రవి కిరణ్, శ్రీకాంత్ , బాబు రావు, వంశీ, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.







### మత్స్య కార్మిక సంఘం కేంద్ర కమిటీ సభ్యురాలుకొప్పు పద్మ

హన్మకొండ ప్రతినిధి, జనవరి 11, మేజర్ న్యూస్ సూర్య:మత్స్య కారుల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని మత్స్య కార్మిక సంఘం కేంద్ర కమిటీ సభ్యురాలుకొప్పు పద్మ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం రాంనగర్ లోని జిల్లా కార్యాలయంలో మత్స్యకారుల జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య, హైదరాబాద్ జిల్లా చైర్మన్, అఖిల భారత మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం కేంద్ర కమిటీ సభ్యురాలు కొప్పు పద్మ హాజరయ్యార. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 23న మత్స్య కారుల సమస్యలపై జిల్లా సదస్సు జరుగుతుందని, ఈ సదస్సులో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, వాటి పరిష్కారం కోసం, భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. కావున మత్స్య కారులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలనీ కొప్పు పద్మ పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమానికి వచ్చే బడ్జెట్‌లో రూ. 5000 కోట్లు కేటాయించాలి. మత్స్యకారులను ఆదుకోవడానికి ప్రతి మత్స్య సొసైటీకి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలి. 50 సం॥లు నిండిన ప్రతి మత్స్యకారునికి నెలకు రూ.5 వేలు పించన్ మంజూరి చేయాలి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం సరైన సమయంలో పోయక పోవడంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావున మత్స్య సొసైటీ బ్యాంక్ అకౌంట్‌లోకే నేరుగా డబ్బులు వేయాలి. మత్స్యకారులు సమాజానికి శ్రేష్టమైన పౌష్టికాహారాన్ని అందిస్తూ వారు మాత్రం ఆర్థిక ఇబ్బందులతో అర్ధాకలితో జీవనం సాగిస్తున్నారు. వృద్ధాప్యంలో వీరిని ఆదుకునే నాథుడే లేడు. ఇతర వృత్తిదారులు (కల్లుగీత, చేనేత)లాగా వృత్తి పెన్షన్ 50 సం॥లు దాటిన మత్స్యకారులందరికి ఇచ్చి వారికి అండగా నిలబడాల్సిన అవసరం వుంది. వృత్తి చేస్తూ ప్రమాదంలో మరణించిన కుటుంబాలు, కుటుంబ పెద్దను కోల్పోయి వీదిన పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న ఎక్స్‌గ్రేషియోలు నేటికి వందలాది కేసులు పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గౌడుగు వెంకట్ మాట్లాడుతూ జిల్లాలోని చెరువులు, కుంటలను శాటిలైట్ సర్వే చేసి ఎఫ్‌టిఎల్ హద్దులు నాటి, హైడ్రాలాంటి చట్టాలను రాష్ట్రవ్యాపితంగా అమలు చేసి భూకబ్జాదారుల నుండి చెరువులను రక్షించాలి. చేపల అమ్మకేమే ప్రదాన జీవనాధారంగా జీవిస్తున్న మత్స్య మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అంతా ఇంతా కాదు. రోడ్ల వెంబడి ఫుట్‌పాత్‌లపై మండుటెండల్లో, వర్షంలో, చలిలో పొట్టకూటి కోసం నానా యాతన పడుతూ వ్యాపారం చేస్తున్నారు. వీరు సంపాదించిన దాంట్లో వ్యాపారం కోసం తెచ్చుకొన్నదంతా గిరిగిరి అప్పులకే, సగం ఆదాయం పోతుంది. దాంతో కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారింది. ఒక్కో సందర్భంలో చేపలు అమ్ముడుపోక, అప్పులు కట్టలేక కుటుంబ పోషణ భారమై విలవిల్లాడుతున్నారు. పెట్టుబడికోసం ప్రతి మత్స్య సొసైటికి రూ.10లక్షల ఆర్థిక సహాయం అందించాలి. మత్స్య మహిళా సొసైటీలకు చేపల వంటకాలు, పచ్చళ్లు, ఇతర అనుబంధ ఉత్పత్తులపై శిక్షణ ఇచ్చి ఉపాది కల్పనకు ఆర్థిక సహాయం ఇచ్చి ఆదుకోవాలి. మత్స్యకారులకు ఇండ్లు లేక చిన్న, చిన్న ఇండ్లలో కాపురాలు చేయలేక అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లు మత్స్యకారులకు మంజూరి చేయాలనిఆయన డిమాండ్ చేసారు.సమావేశ అనంతరం సదస్సు కరపత్ర ఆవిష్కరణ జరిగింది. ఈ సమావేశంలో టిఎంకెఎంకెఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మోరె కుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు దువ్వ సమ్మక్క, జిల్లా కమిటీ సభ్యులు పోలు వనమ్మ , విక్రమ్, గోల్కొండ హిమబిందు, సక్కుబాయి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో  అంతర్జాతీయ క్రీడా ప్రాంగణం కోసం స్థల సేకరణ









**25 నుండి 50 ఎకరాల విస్తీర్ణంలో  ఏర్పాటుకు కృషి**

**ఆటలో గెలుపు ఓటములు సహజం**

**క్రీడల పై ప్రత్యేక దృష్టిసారిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**యువత తలుచుకుంటే**

**భారతదేశ రూపు రేఖలు మార్చొచ్చు**

**అల్లం బాలకిషోర్ రెడ్డి సహాయం అభినందనీయం**

**57 వ ఖో ఖో టోర్నమెంట్ ముగింపు సమావేశంలో**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

గీసుగొండ జనవరి11మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ లో అంతర్జాతీయ స్థాయిలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు 25 నుండి 50 ఎకరాల్లో ఉండే విధంగా స్థలాన్ని సేకరిస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.శనివారం గీసుగొండ మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి 57 రాష్ట్ర స్థాయి ఖోఖో సీనియర్స్ ఛాంపియన్షిప్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పట్టి నుండి క్రీడలకు పెద్ద పీట వేస్తుందని,అందులో భాగంగా క్రీడాకారిణి దీప్తికి కోటి రూపాయల నగదుతో పాటు, 500 గజాల స్థలం,గ్రూప్ వన్ ఉద్యోగం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో టోర్నమెంట్ నిర్వహించడం టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని,ఓటమి చెందిన వాళ్లు కృంగిపోకుండా పట్టుదలతో శ్రమించి రానున్న పోటీలో విజయం సాధించాలని సూచించారు. క్రీడాకారులు తల్లిదండ్రుల కలలు నెరవేర్చి,తమ లక్ష్యాలను సాకారం చేసుకోవాలని సూచించారు.టోర్నమెంట్  నిర్వహణకు అల్లం బాలకిషోర్ రెడ్డి పెద్దఎత్తున సాయం చేయడం గొప్ప విషయమన్నారు.క్రీడలకు సంబంధించన సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞ తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఈ క్రీడలు పూర్తిగా దాతల సహకారంతోనే నిర్వహిస్తున్నామని,ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించలేదని తెలిపారు.అల్లం బాల కిషోర్ రెడ్డి టోర్నమెంట్ నిర్వహణకు రూ.5లక్షలు సహాయం చేసి పెద్దమనసు చాటు కున్నారాన్నారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడినవారు వచ్చే పోటీలకు శ్రమించి సిద్ధంగా ఉండి  విజయం సాధించాలని తెలిపారు.క్రీడల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని,గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను పట్టించుకోలేదని ఆరోపించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు తన సిడిఎఫ్ నిధుల ద్వారా కోటి 25 లక్షల రూపాయలను మినీ స్టేడియానికి కేటాయించనున్నట్లు జంగా రాఘవరెడ్డి తెలిపారు.ఎన్నో విమర్శలు ఎదుర్కొని వీరగని రాజకుమార్ ఈ టోర్నమెంట్ విజయవంతం చేశారని ప్రశంసించారుసిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొన్నవారికి జాతీయతత్వం, సమయస్ఫూర్తి, సమిష్టి లక్ష్యాన్ని,న్యాయ  నిర్ణేత శక్తి అలవాటు పడుతుందని, శారీరక,మానసిక దారుఢ్యం పెరుగుతుందని,సిరిసిల్ల రాజయ్య తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి వారిలోని ప్రతిభను వెలికి తీయాలని అన్నారు. వరంగల్ లో మినీ స్టేడియం ఏర్పాటు చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, తాను ఎమ్మెల్యే అయినప్పుడు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.కార్యక్రమంలో టోర్నమెంట్ చైర్మన్ అల్లం బాలకిషోర్ రెడ్డి,టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ వీరగోని రాజ్ కుమార్,తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తి, కైలాస్ యాదవ్,రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్

పెగళ్లపాటి లక్ష్మీనారాయణ,దేవాలయ చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి,అంజన్ రావ్,క్యాంప్ ఇంచార్జిలు కోట రాంబాబు,వీరగోని స్వప్న తదితరులు పాల్గొన్నారు.

**ఖో ఖో పురుషుల విభాగంలో వరంగల్ విన్**

**మహిళా విభాగంలో రంగారెడ్డి..**

**విజేతలు వీరే....**

హోరాహోరీగా జరిగిన ఖో ఖో క్రీడలో వరంగల్ జిల్లా క్రీడాకారులు రంగారెడ్డి క్రీడాకారుల పై 4 పాయింట్స్ తేడా పై ఘనవిజయం సాధించారు. మహిళల విభాగంలో రంగారెడ్డి జిల్లా మహిళా క్రీడాకారులు మహబూబ్ నగర్ జిల్లా క్రీడాకారులపై 5 పాయింట్స్ తేడాతో విజయం సాధించి విన్ అయ్యారు.కాగా పురుషుల విభాగంలో ద్వితీయ స్థానంలో హైదరాబాద్, తృతీయ స్థానంలో ఆదిలాబాద్ జట్లు నిలిచాయి.మహిళా విభాగంలో ద్వితీయ స్థానంలో నల్గొండ, తృతీయ స్థానంలో హైదరాబాద్ జట్లు నిలిచాయి.



# వీరన్న సేవలో ఇంటెలిజెన్స్ ఎస్పీ

భీమదేవరపల్లి, జనవరి 11 ,మేజర్ న్యూస్ సూర్య,కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శనివారం వరంగల్ ఇంటెలిజెన్స్ ఎస్పీ భాస్కర్ వీరన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలీస్ సిబ్బందికి భద్రతా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. జాతరలో పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పలు జాగ్రత్తలు వహించాలని అన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఆటంకం కలగకుండా చూసుకోవాలన్నారు. జాతరలో పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో ఇంటెలిజెన్స్ డీఎస్పీ సత్యనారాయణ, ఇంటెలిజెన్స్ సీఐ జితేందర్ రెడ్డి, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై సాయిబాబు ఉన్నారు.

# విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో క్రీడలు సైతం అంతే ముఖ్యం




## సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి వేం చెన్న,వేం పురుషోత్తం రెడ్డి మెమోరియల్ రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలను ప్రారంభించిన సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి

కేసముద్రం,జనవరి 11, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో.. విద్యతోపాటు క్రీడలు అంతే ముఖ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సలహాదారులు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి అన్నారు. కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ నందు సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తండ్రి వేం చెన్న కృష్ణారెడ్డి, అన్నయ్య వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం మూడు రోజులపాటు నిర్వహించ నున్న రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ ఛాంపియన్-2025 షిప్ పోటీలను సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి ప్రారంభించారు. ముందస్తుగా మోడ్రన్ కబడ్డీ రూపకర్త, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల అవసరం ఉందని, క్రీడలతో వికాసం కలుగుతుందన్నారు. కేసముద్రం మండలంలో అనేకమంది క్రీడా ప్రతిభా వంతులు ఉన్నారని, గతంలో రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో అనేక క్రీడా పోటీలను నిర్వహించిన అనుభవం మరచిపోలేని దన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంలో మండల, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మంచి స్థానం



లభించినందుకు, మండల, నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధిలో అండగా ఉంటానని వేం నరేందర్ రెడ్డి అన్నారు.కేసముద్రం మండలంలో పలు రకాల కళాశాలల ఏర్పాటుతో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని, మండల కేంద్రంలో చేపట్టనున్న రోడ్ల విస్తరణ ప్రజల అభివృద్ధి కోసమేనని గ్రహించాల న్నారు. సంక్షేమం, అభివృద్ధి సమపాలలో జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.అందరూ కలిసికట్టుగా రాజకీయాలక తీతంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని వేం నరేందర్ రెడ్డి తెలిపారు. అదేవిదంగా మండల అభివృద్ధిలో భాగంగా 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరికాగా 50 పడకల ఆసుపత్రిగా పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.పాఠశాల అభివృద్ధిలో భాగంగా రెండు కోట్ల వ్యయంతో ప్రహరీ గోడ, డైనింగ్ హాల్ తో పాటు ఇతర నిర్మాణాలకు అనుమతులను ఇప్పించినందుకు ఈ సందర్భంగా నరేందర్ రెడ్డికి, ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కబడ్డీ పోటీల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపి పోరిక బలరాం నాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త వద్దిరాజు కిషన్, మార్క్ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, పిసిసి సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు బండారు వెంకన్న, బండారు దయాకర్, కదిర సురేందర్, టౌన్ అధ్యక్షులు రావుల మురళి తదితరులతో కలిసి సరస్వతి విగ్రహానికి పూలమాల వేశారు. అలాగే ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తండ్రి వెంకట కృష్ణారెడ్డి, సోదరుడు వేం పురుషోత్తం రెడ్డిల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు రావుల మురళి, నాయకులు బండారు వెంకన్న, బండారు దయాకర్,మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, మండల విద్యాధికారి కాలేరు యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, బండారు నరేందర్, రాష్ట్ర కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య, మార్కెట్ డైరెక్టర్లు చిదురాల వసంత రావు,ఎండీ అయ్యూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి,పోలేపాక నాగరాజు,దామరకొండ ప్రవీణ్ కుమార్, వేముల శ్రీనివాస్ రెడ్డి, గండి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ చిన్న వెంకన్న, మూల భూలోక్ రెడ్డి, పోలేపల్లి వెంకటరెడ్డి, మహమ్మద్ నవాజ్ అహ్మద్,కొండ సురేష్, పందుల సారయ్య, సుందర్ వెంకన్న, రాంచందర్, సుమన్, ఫిజికల్ డైరెక్టర్లు చెడిపల్లి ఐలయ్య, కొమ్ము రాజేందర్, కొప్పుల శంకర్ తో పాటు పలువురు క్రీడాకారులు, క్రీడాభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ మోసాలకు యువకుడు మృతి.



వర్ధన్నపేట.జనవరి11(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట మండలం కేంద్రంలో అన్ లైన్ బెట్టింగ్ తో మరో యువకుడు బలైయిన సంఘటన ఇల్లంద గ్రామంలో చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లైశెట్టి రాజు అనే యువకుడు ఆన్ లైన్ గేమ్స్ తో మోసపోయి దాదాపు 30 లక్షల రూపాయలు పోగొట్టుకోవడం తో మనస్తాపం చెందిన రాజు ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయం లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.అని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు..



వర్ధన్నపేట.జనవరి11(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర రీతిలో పోస్టులు పెట్టాడంటూ ఆర్జీ టీవి యూట్యూబ్ రిపోర్టర్ రాజ్ కుమార్ పై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించగా జనగామ సబ్ జైలులో ములాకత్ ద్వారా రాజ్ కుమార్ ను తక్షణమే విడుదల చేసి క్షమాపణ చెప్పాలని వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రహదారికి చుట్టుపక్కల నిర్బంధం చేస్తూ రోడ్డు పై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేసిన బిఆర్ఎస్ నియోజకవర్గ శ్రేణులు.